# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆఇవారం 23 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


# డ్వాక్రా... టోకరా?



ప్రభుత్వం మారిన ఇక్కడ గత వైకాపా పాలనే కనపడుతుండడం గమనార్హం. అధికార పార్టీలోఅడిగే వారు లేకపోవడం నాలుగు వర్గాలుగా ఏర్పడడం కొన్ని శాఖల అధికారులకు వరంగా మారింది. నందలూరు మండలంలోని స్వయం సహాయక సంఘాలు పేదలపాలిట శాపంగా మారి పెద్దలకు అగ్ర తాంబూలం వేస్తుండడం గమనార్హం.

- పేద మహిళల దరిచేరని పథకాలు
- స్వయం సహాయక సంఘాల్లో ఉద్యోగస్తులే అధికం.
- యానిమేటర్ల ఇష్టారాజ్యం
- గతంలో లక్షలుమింగేసిన యానిమేటర్లకు సంఘంలో అవకాశం
- గ్రూప్ లీడర్ల ఇష్టారాజ్యం... లక్షల మింగేసి పరారైన వైనం
- మహిళా సంఘాల పట్ల యానిమేటర్ల చిన్న చూపు.
- గడిచిన ఎన్నికల్లో వైకాపాకు యానిమేటర్ల ప్రచారం.

-అయినా వారిపై వేటుపడదా...

-నందలూరులో యానిమేటర్ల ఇష్టారాజ్యం


వివరాలు 2లో





## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- ఆర్కేవ్యాలీ సీఐ ఉలసయ్య
- విధ్యార్థులకు యాంటి డ్రగ్స్ పై అవగాహన




**వేంపల్లె మేజర్ న్యూస్:** విధ్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆర్కేవ్యాలీ సీఐ ఉలసయ్య తెలిపారు. శనివారం ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలోని క్యాంపస్ లో విధ్యార్థులకు యాంటి డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా హాజరైన సిఐ ఉలసయ్య, కడప ఫ్యాక్షన్ జోన్ ఎస్సై లక్ష్మీ లు మాట్లాడుతూ మత్తు పదార్థాలు ఉపయోగించడం చట్టరీత్యా నేరమని, వీటిక అలవాటుపడి తమ భవిష్యత్ నాశనం


మిగతా 2లో


## ఇద్దరు దొంగలు అరెస్ట్

### -ఏడు ద్విచక్ర వాహనాల స్వాధీనం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు రూరల్ లోని ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి, 2 లక్షల 50 వేల రూపాయల విలువైన 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరావు తెలిపారు. శనివారం సాయంత్రం జమ్మలమడుగు పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. జమ్మలమడుగు మండలం గొరిగనూరుకు చెందిన మిద్దె రాముడు, పోరెడ్డి నాగేశ్వర్ రెడ్డిలు బైకులు దొంగతనం చేసి వాటిని అమ్మగా వచ్చిన డబ్బులను జల్సా ఖర్చులకు వాడుకునే వారన్నారు. జమ్మలమడుగులో 3, ప్రొద్దుటూరు లో 2, రైల్వే కోడూరు, తిరుపతిలో ఒక్కొక్కటి చెప్పిన మొత్తం 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ లింగప్ప, ఎస్సై, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేయాలి

### -టీటీడీ జేఈవో వీరబ్రహ్మం

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలం ఏకశిలా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో అన్ని ఏర్పాట్లను అనది కాలంలో పూర్తి చేయాలని శనివారం తిరుపతిలోని తన పరిపాలన కార్యాలయంలో ఏర్పాటుచేసిన అధికారుల సమావేశంలో టిటిడి జెఈఓ వీరబ్రహ్మం అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ రాగల 2025 ఏప్రిల్ 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు టిటిడి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో కడప జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారుల సలహాల సూచనల మేరకు టీటీడీ అధికారులందరూ ఏకతాటిపై నిలబడి కలిసికట్టుగా పనిచేసి నిర్వహించాల్సిన పనులలో ఎటువంటి రాజి లేకుండా పూర్తిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు మౌలిక విషయాల విషయంలో ఎటువంటి తవక తవకలు లేకుండా రాజీ పడకుండా ఒక మెనూ ప్రకారం అన్ని వసతులను కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అంతేకాకుండా ఏప్రిల్ 11వ తేదీన సీతారామ కళ్యాణం మహోత్సవం నాడు పలు రాష్ట్రాలకు ప్రాంతాలకు చెందిన రామ భక్తులు కళ్యాణోత్సవంలో పాల్గొనేందుకు వస్తున్న కారణంగా పార్కింగ్ ప్రదేశాలు, విచారణ కేంద్రాలు, మంచినీరు, అన్న ప్రసాదము, స్వామివారి ముత్యాలు తలంబ్రాల వితరణ తదితర విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా పనిచేసి అన్ని ఏర్పాట్లకు సన్నద్ధం కావాలని ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. సీతారామ కళ్యాణోత్సవ ఏర్పాట్లకు ముందుగా ఉత్తర్వులు తీసుకుని ప్రారంభించాలన్నాడు. వేల సంఖ్యలో సీతారామ కళ్యాణానికి భక్తులు వచ్చే అవకాశం ఉందని ఒక


మిగతా 2లో




## అభివృద్ధి వైపే రాష్ట్ర ప్రజలందరూ : ముక్కా రూపానందరెడ్డి



**రైల్వేకోడూరు (రూరల్ ) మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి వైపే రాష్ట్ర ప్రజలు ఉన్నారని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. శనివారం బాపట్లలో కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాలలో ఆయన పాల్గొని అనంతరం ఫోన్ ద్వారా విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని మాయమాటలతో చెప్పి కల్లబొల్లి మాటలతో కాలయాపన చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తుంగలో త్రొక్కారని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన కళ్యాణ్ లు రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ప్రయాణించేందుకు ఎన్నో పథకాలను తెప్పిస్తున్నారని ఇప్పటికే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడిలో పడిందని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమము రెండు కళ్ళుగా ఉమ్మడి ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన అన్నారు. బాపట్లలో ఎంతోమంది ఓటర్లు తెలుగుదేశాన్ని ఆదరాభిమానాన్ని కురిపిస్తున్నారని ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుస్తారని ప్రజలు అభివృద్ధి వైపే ప్రయత్నిస్తున్నారని ప్రయత్నిస్తున్నారని అన్నారు. అభ్యర్థులను నియమించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు చాతుర్యం ఉందని ఓటర్లను ఏ విధంగా ఆకట్టుకోవాలో బాబుకు పూర్తిగా తెలుసునన్నారు. ముఖ్యంగా ఓటర్లకు అభివృద్ధి వైపే మొగ్గు చూపుతున్నారని రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ హవా నెరవేరబోతున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ అబ్జర్వర్ శివ సాంబి రెడ్డి తో పాటు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి ముఠాను అదుపులోకి తీసుకున్న పోలీసులు

### - రూ. 2.5లక్షలు విలువైన 20 కిలోల గంజాయి స్వాధీనం
### - డీఎస్పీ కొండయ్య నాయుడు వెల్లడి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : గంజాయి ముఠాను శనివారం రెండవ పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ. 2.5 లక్షల విలువ చేసే 20 కిలోల గంజాయిని పట్టుకున్నారు. శనివారం స్థానిక రెండో పట్టణ పోలీస్ స్టేషనులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను అరెస్టు చూపించారు. ఈ సందర్భంగా డిఎస్పీ కొండయ్యనాయుడు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు వచ్చిన పక్కా సమాచారం మేరకు క్రైమ్ సీఐ చంద్రశేఖర్,రెండో పట్టణ సీఐ రామచంద్ర,రూరల్ సిఐ సత్యనారాయణ,క్రైమ్ సిబ్బంది తదితరులు గంజాయి సరఫరాదారులపై దేగకన్ను వేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మదనపల్లి పట్టణం చంద్రా కాలనీకి చెందిన భాగ్యమ్మ (31),ఆవుల శివమ్మ (24),ఆవుల అనిల్ (27)లు గంజాయి విక్రయిస్తూ పట్టుపడ్డారన్నారు. వీరి వద్ద నుంచి రూ. 2.5 లక్షలు విలువ గల 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పలమనేరు,పుంగనూరు,పిటిఎం పోలీస్ స్టేషన్లో భాగ్యమ్మపై గతంలో మూడు గంజాయి కేసులు కూడా నమోదయ్యాయని డీఎస్పీ తెలిపారు. వైజాగ్ నుంచి గంజాయిని తీసుకొస్తున్నట్లు నిందితులు తెలిపారన్నారు వీరిపై పీడీ యాక్టు నమోదు చేసేందుకు ఎస్పీకి సిఫారసు చేస్తామని తెలిపారు. మదనపల్లె నియోజకవర్గంలో ఎక్కడైనా గంజాయి విక్రయాల జరుగుతుంటే తమకు సమాచారం అందించాలని,గంజాయిని నియంత్రించేందుకు పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మదనపల్లె పట్టణ,పరిసర ప్రాంతాల్లో కొంతమంది యువత గంజాయికి అలవాటు పడ్డారన్నారు. గంజాయి సేవించినట్లు మాకు తెలిస్తే వారిని స్టేషనుకు తీసుకొచ్చి వాసన పట్టి కూడా వారిపై బైండోవర్ చేసుకుని అవసరమైతే కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు గంజాయి,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి)** చేసుకోవద్దన్నారు. అలాగే దీని వల్ల శరీరంలో కలిగే దుష్ప్రభావం, మానసిక రుగ్మతలు, చట్టపరమైన చర్యల గురించి వివరించారు. ప్రజలను విధ్యార్థులే ముందుండి చైతన్యపర్చాలన్నారు. పోలీసు కళా జాగృతి బృందం హెడ్ కానిస్టేబుల్ నరసరావు ఆధ్వర్యంలో దీని వల్ల కలిగే దుష్ప్రభావాలను నృత్య, నాటక, పాటల రూపంలో ప్రదర్శనలు చేశారు. ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సకాలంలో పూర్తిచేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**ప్లాన్ ప్రకారం క్రమబద్దీకరణగా ఏర్పాట్లు చేయాలన్నారు. సీతారామ కళ్యాణోత్సవం రోజు నిర్విరామంగా విద్యుత్ సరఫరా అయ్యేందుకు కడప జిల్లా అధికారులతో ముందుగా చర్చించాలన్నారు. ఏది ఏమైనప్పటికీ శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు టీటీడీ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న కారణంగా తిలకించేందుకు వస్తున్న భక్తులకు అన్ని సదుపాయాలు కలిగించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా టీటీడీ జేఈవో వీరబ్రహ్మం అధికారులను సమావేశంలో ఆదేశించడం జరిగింది.



## డ్వాక్రా... టోకరా?

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

మధ్య తరగతి మహిళల కోసం వారి ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వయం సహాయ సంఘాలు చాలాకాలంగా ఉద్యోగస్తులకు రాజమార్గంగా మారాయి. ఉద్యోగస్తుల భార్యలు సంఘాలను ఏర్పాటు చేసుకోవడం రుణాలు తీసుకోవడం ఇక్కడ పరిపాటిగా మారింది. ఈ విషయాలను పక్కన పెడితే నందలూరు మండలంలోని పలు ప్రాంతాల్లోని యానిమేటర్లు రాజకీయ నాయకులను మించిపోయారన్న విమర్శలు పెద్ద ఎత్తున వినపడుతున్నాయి. గతంలో కొన్ని సంఘాల లీడర్లు యానిమేటర్లు కలిసి బ్యాంకు నుండి లభించిన లక్షలాది రూపాయల రుణాలను మింగేయడం, ఈ పంచాయతీ పోలీస్ స్టేషన్లో చేరడం జరిగింది. పొత్తపి నల్లతిమ్మాయపల్లి అరవపల్లి,నాగిరెడ్డిపల్లి ప్రాంతాలలో ఇటువంటి సంఘటన జరగడం బాధిత సంఘాల్లోని మహిళలు ఏం చేయాలో తెలియగా పోలీసులను ఆశ్రయించిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి.

ఇటీవల నాగిరెడ్డిపల్లి లో గ్రూప్ లీడర్ యానిమెటర్ కలిసి దొంగ సంతకాలు సృష్టించి బ్యాంకు నుండి 10 లక్షల రుణం తీసుకొని పరారైన విషయం తెలిసిందే. అయితే బ్యాంకు మేనేజర్ గ్రూపు సభ్యులందరికీ నోటీసులు ఇవ్వడం గమనార్హం. ఇదిలా ఉండగా గతంలో ఒక యానిమేటర్ లక్షలాది రూపాయల సొమ్మును అక్రమంగా మింగేసిన ఆమెను ఏమీ చేయలేక సంబంధిత స్వయం సహాయక బృందాలు అధికారులు చేతులెత్తేశారు. తిరిగి అదే మహిళలలను మళ్లీ సంఘంలో సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందని పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు రుణాలు తీసుకొని చేతులెత్తేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా సంఘ సభ్యులపై లేనిపోని ఆరోపణ చేస్తూ ఆ సంఘాలను నిర్వీర్యం చేసిన ఘనత నందలూరు డ్వాక్రా అధికారులకే చెల్లింది. దీంతో సంబంధిత గ్రూపులోని సంఘ మహిళలు చేసేది ఏమీ లేక మిన్న కుండీ పోయారు. ఈ విషయాలను పక్కన పెడితే ప్రస్తుతం పని చేస్తున్న యానిమేటర్లు గడిచిన ఎన్నికల్లో వైకాపా ఏజెంట్లను మించిపోయారు. ఇంటింటికి తిరిగి సంఘ సభ్యులను బెదిరించి వైకాపాకు అనుకూలంగా ఓట్లు వేయకపోతే రుణాలు ఇవ్వమని బెదిరించిన సంఘటనలు ఉన్నాయి. కాగా అధికారం మారింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అయినా కూడా యానిమేటర్లు ను మాత్రం తొలగించకుండా వారినే కొనసాగించడం గమనార్హం. ప్రస్తుతం యానిమేటర్లు స్వయం సహాయక బృందాల మహిళలను తమ ఇండ్ల చుట్టూ తిప్పుకోవడం ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం జరుగుతున్న ఏ ఒక్కరు ప్రశ్నించడం లేదు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ తో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొంది. వైకాపాతో అంటగాగిన యానిమేటర్లను తొలగించమని కొందరు అధికార పార్టీ నేతలు ప్రయత్నించిన మరికొందరు అడ్డు పడటం జరిగిందని పలువురు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారం దేనికి సంకేతమో కూటమిలోని నేతలే తమను ప్రశ్నించుకోవాలని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యానిమెటర్ లను తొలగించి స్వయం సహాయక సంఘాల మహిళలకు సరైన న్యాయం జరిగేలా చూడాలని పలువురు వేడుకుంటున్నారు.

## ప్రణాళిక, పట్టుదలతో విద్యార్థులు లక్ష్యాలను అధిగమించవచ్చు

### - సుంకు ఉష గౌతమి కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్







**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** సహనం,పట్టుదలతో విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చునని సుంకు ఉష గౌతమి మోమోరియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్ పేర్కొన్నారు. పట్టణంలోని సుంకు ఉష గౌతమి మెమోరియల్ జూనియర్ కాలేజ్ ఫేర్వెల్ డే వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మంజునాథ్ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించడంలో సుంకు ఉష గౌతమి మెమోరియల్ జూనియర్ కాలేజ్ ముందుందని కొనియాడారు. అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణ,ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తద్వారా తల్లిదండ్రులు,కళాశాలకు మంచిపేరు తీసుకోని రావాలని కోరారు. విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు,అధ్యాపక బృందానికి ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు.

## అనాథ శవానికి ఎస్సై ఆధ్వర్యంలో అంతక్రియలు

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేని వ్యక్తి తిరుగుతుండేవాడు. మతిస్థిమితం లేని వ్యక్తి శుక్రవారం రాత్రి చనిపోగా సుండుపల్లి ఎస్సై ముత్యాల శ్రీనివాసులు మానవతా భావంతో దగ్గరుండి అంత్యక్రియలు జరిపించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, సంఘ సేవకుడు డాక్టర్ సయ్యద్ అహ్మద్, వంశీ, అబ్బాస్, అషు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

### - కోరం లేక వెలవెలబోయిన సర్వసభ్య సమావేశం

**సిద్ధవటం, మేజర్ న్యూస్:** సిద్ధవటం మండల అభివృద్ధి కార్యాలయం సభా భవనంలో శనివారం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా పడింది మండలంలో ఎంపీటీసీలు సభ్యులు11 ఉండగా సిద్ధవటం, జంగాలపల్లి, పొన్నోలు గ్రామాలకు చెందిన మహిళ ఎంపీటీసీ సభ్యులు,3,మాత్రమే సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు బొగ్గిడి వారి పల్లె, మాధవరం,1,2, పెద్దపల్లి వంతాటిపల్లి, ఉప్పరపల్లి, మాచుపల్లి,టక్కోలు గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు 8 మంది సమావేశానికి హాజరు కాకపోవడంతో కోరం లేక వాయిదా పడింది మండలంలో త్రాగునీటి సమస్య, డ్రైనేజీ, గ్రామాల్లో సిసి రోడ్లు మండల సమస్యలపై ప్రజా ప్రతినిధులు సమస్యలు పరిష్కారం చేస్తారని మండల ప్రజలు ఆశ పెట్టుకున్నారు సమావేశం వాయిదా పడడంతో ప్రజలకు నిరాశ మిగిలింది ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ తో కలిసి ముగ్గురు సభ్యులు మాత్రమే హాజరయ్యారని సమావేశం జలపడానికి నలుగురు ఎంపీటీసీలు ఉండాలని కోరం లేక సభ వాయిదా వేశామని తిరిగి శివరాత్రి ఉత్సవాలు అయిపోయాక తేదీ ప్రకటిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధికారులు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల కబంధ హస్తాల నుంచి మా భూములను కాపాడండి



– జాతీయ రహదారిపై బాధితుల ధర్నా,రాస్తారోకో

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కబ్జాదారుల కబంధ హస్తాల నుండి మా భూమిలని కాపాడి న్యాయం చేయాలంటూ బాధితులు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. అంతేకాకుండా ఆగ్రహావేశాలతో ప్రహరీ పలకలను ధ్వంసం చేసి భూమిలోకి ప్రవేశించారు.ఈ సంఘటన శనివారం కురబలకోట మండలంలో జరిగింది. వివరాలు మండలంలోని అంగళ్లు పంచాయతీ మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో సర్వే నంబర్–220/4లో ఉన్న ఐదెన్నర ఎకరాల భూమిలో గతంలో ఫ్లాట్లు వేసి విక్రయిం చారు. ఈనేపథ్యంలో కురబలకోట, మదనపల్లె, తిరుపతి, తంబళ్లపల్లె తదితర ప్రాంతాలకు చెందిన 72మంది ఫ్లాట్లను కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. అయితే కురబలకోట మండలం తుమ్మ చెట్లపల్లెకు చెందిన చల్లా మోహన్,కడప జిల్లా పులివెం దులకు చెందిన సతీష్ తమ అనుచరవర్గంతో కలసి గత వైసీపీపాలనలోఆభూమిని దౌర్జన్యంగా కబ్జా చేశారు. ముఖ్యంగా ఇళ్ల నిర్మా ణాలను అడ్డుకుని, సిమెంట్ పల కలతో ప్రహరీ ఏర్పాటు చేశారు.దీంతో భూమిలోకి వెళ్లేందుకు దారి లేక నిర్మాణాలను ఆపేశారు.పైగా కొనుగోలుదారులు తమ స్థలాలను కాపాడుకు నేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందులోభాగంగా కబ్జాదారుల నుంచి తమ భూమిని కాపాడి న్యాయం చేయాలంటూ పలుమార్లు జిల్లా,మండల స్థాయి అధికారులను కలసి వినతి పత్రాలు అందజేసినా ఫలితం లభించలేదు.కాగా ఎన్నా ళ్లయినా భూమి లోకి రానీయకుండా కబ్జా దారులు అడ్డుపడు తుండడంతో శనివారం బాధితులు ఆగ్రహిం చారు.స్థలం ఎదుటే ఉన్న జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.దీంతో గంటపాటు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ముదివేడు పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులకు సర్దిచెప్పినా వినకుండా ఆగ్రహావేశాలతో ప్రహరీ పలకలను ధ్వంసం చేసి భూమిలోకి ప్రవేశించారు. అలాగే ప్రత్యర్థులు అడ్డుకునే ప్రయత్నం చేసినా ఆందోళనకా రులు లెక్క చేయలేదు.ఈక్రమంలో ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని కొను గోలు చేసిన భూములను తమకు అప్పగించాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా న్యాయం కోసం ఏళ్లతరబడి పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించు కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ప్రభుత్వాన్ని వేడుకుంటున్నట్లు బాధితులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధితులకు న్యాయం చేయాల్సి ఉంది.

# రక్తదానం చేయడానికి యువత ముందుకు రావాలి



డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** ఎదుటి వ్యక్తి ఆపదలో ఉంటే ఈ రోజుల్లో మాకెందుకు అని పక్కనుండివెళ్లిపోయే రోజులివి. ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి ప్రతి ఒక్కరూ రక్తదానం ఇవ్వ డానికి ముందుకు రావాలి. రక్తము ఇవ్వడంలో ఎటువంటి ఇబ్బంది హానికరం ఉండదు. ఇంకా మీకు మీరు చాలా ఆరోగ్యంగా ఉండటం జరుగుతుంది. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణము లోని అత్యవసర సమయంలో ఓ గర్భిణీ స్త్రీకి రక్తము అవసరం గాక శ్రీ దీప బ్లడ్ బ్యాంక్ నందు హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ జగన్నాథ్ అనే యువకుడు రక్తదానం చేయించి పేషెంట్ వారికి అందించారు. అత్యవసర సమయంలో స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన జగన్నాద్ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసారు.

# రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రతి రైతు నమోదు చేసుకోవాలి



జిల్లా వ్యవసాయ అధికారి చంద్రానాయక్

**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని గోపగుడిపల్లె, కల్పనాయినిచెరువు రైతు సేవా కేంద్రమును శనివారం జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ (డిపటలైజేషన్) –చేయుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ఠగుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి) ఆధారకార్డ్ తరహా రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. స్వంత భూములు గల ప్రతి రైతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లబ్ధి చెందే వివిధ పథకాలు పీఎం కిసాన్, ఎరువుల రాయితీ, పెట్టుబడి రాయితీ, పంటల రుణాలు, సూక్ష్మ సేద్యం పై , రాయితీపై విత్తనాలు,సూక్ష్మపోషకాలు,పొందడానికి తప్ప నిసరిగా రైతు విశిష్ట సంఖ్య నమోదు నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. కావున రైతులు వారి యొక్క పట్టాదారు పాసు పుస్తకము, లేదా 1–బి, ఆధార్ బీరాక్స్ మరియు ఆధార్ నంబరుకు లింక్ అయిన ఫోన్ తీసుకొని సంబంధిత రైతుసేవాకేంద్రం సిబ్బంది దగ్గర నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వై. నాగమణి , విపీపీలు శ్రీకాంత్, వీణి, దయానందరెడ్డి రైతులు పాల్గొన్నారు.

# ఇండో -నేపాల్ క్రికెట్‌లో నందలూరు వాసి ప్రతిభ



ప్లేయర్ ఆఫ్ ద సీరియస్ అవార్డును అనుకుంటున్న శివకోటి

**నందలూరు మేజర్‌న్యూస్:** ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు జరిగిన ఇండొ – నేపాల్ డిసెబుల్ టీ 20 మ్యాచ్‌లో నందలూరు మండలానికి చెందిన ఎలుచూరి శివ కోటి కెప్టెన్‌గా వ్యవహరించి తనదైన ప్రతిభ కనబరిచి మూడు టి20 మ్యాచ్లో అన్ని గెలుపొందని క్రియాశీల కన్నా ముందుకు తీసుకుపోవడం ద్వారా జరిగిన మూడు మ్యాచ్లో 11 వికెట్లు తీసి 72 పరుగులుతో ఆల్ రౌండ్ ప్రదర్శన కనబరిచినందుకు ప్లేయర్ ఆఫ్ ద సీరియస్‌కు ఎంపిక ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా పత్రిక సమావేశంలో ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ తాను ఈ స్థాయికి రావడానికి మండలంలోని చాలామంది సహాయ సహకారాలు అందించాలని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. క్రికెట్లో రాణించేందుకు తనకు శిక్షణ ఇచ్చి మెలికలు నేర్పించిన క్రికెట్ కోచ్ అందరికీ మరియు బోర్డ్ ఆఫ్ డిజేబుల్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, కడప డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ , నందలూరు సబ్ సెంటర్ క్రికెటర్ అసోసియేషన్ వారి యొక్క విలువైన సూచనలు పాటించి తాను ఇంతటి విజయాన్ని సాధించగలిగానని వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# రామాపురం విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏఈగా శ్రీనివాసులు రెడ్డి



**రామాపురం మేజర్‌న్యూస్ :** రామాపురం మండలం విద్యుత్ శాఖ ఏఈగా శ్రీనివాసులు రెడ్డి శనివారం బాధ్యతలు చేప ట్టారు. రాయచోటి రూరల్ మండలంలో విద్యుత్ శాఖలో ఏఈగా పనిచేస్తున్న శ్రీనివా సరెడ్డి రామాపురం మండలం ఇన్చార్జి ఏఈగా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న వరప్రసాద్ రెడ్డి ప్రమోషన్ పై బదిలీ అయ్యారు. దీంతో రాయచోటిలో పనిచేస్తున్న శ్రీనివాసరెడ్డిని ఇన్చార్జిగా నియమి ంచారు. ఈ సందర్భంగా రామాపురం సబ్ స్టేషన్‌లో నూతనంగా వచ్చిన శ్రీనివాసరెడ్డికి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఏఈ వరప్రసాద్ రెడ్డి.సబ్ స్టేషన్ ఇన్చార్జ్ రవి కుమార్ రెడ్డి.లైన్మెన్లు ఈశ్వర్ రెడ్డి.ఆలీ. జీ.వి రమణ.తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలతో ఎరువుల విక్రయం

– ఒక్కో బస్తా యూరియా 300 నుండి 350 వరకు అధికారుల నిర్లక్ష్యం – చెలరేగిపోతున్న డీలర్లు



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండలంలో ఉన్న ఫర్టిలైజర్స్ అంగడి యజమానులు అడుగడుగునా నిబంధనలు అతిక్రమిస్తూ రైతు కంట కన్నీరు రావడానికి పాత్రులవు తున్నారు రైతులకు అందుబాటులో ఉండి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించవలసిన వారు చిట్వేలి లో ఎరువులు దుకాణ యజమాని దారులు లాభార్జన ప్రధాన ధ్యేయంగా నడుచుకోవడం ఆందోళన కలిగిస్తుందిముఖ్యంగా ప్రతి షాప్‌లో కూడా ఎంత స్టాక్ ఉంది ఆ స్టాక్ సంబంధించివివరాలు వాటి ధరలు అన్నియు కూడా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలి కొన్ని షాపులలో అసలు బోర్డులే ఏర్పాటు చేయలేదు ఒకవేళ ఏర్పాటు చేసిన షాపుల్లో నామమాత్రంగా ఏర్పాటు చేస్తున్నారే తప్ప ప్రజలకు సరైన సమాచారం లభ్యం కావడం లేదు ధరలలో ప్రభుత్వ ధరల ప్రకారం ఒక్కో యూరియా బస్తా 50 కేజీలు 262 రూపాయలు ప్రభుత్వ ధరల ప్రకారం చిట్వేలలో ఉన్న ఎరువులు అంగడి యజమానులు అమ్మడం లేదని యూరియానే ఒక్కొక్క షాపులో ఒక్కొక్క రేటు విక్రయిస్తున్నారని 300 నుండి 340 చిట్వేలలో యూరియా విక్రయించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది కొంతమంది షాపు యజమానులైతే రైతులకు ఎలాంటి క్రిమిసంహారక మందులు రసాయనిక ఎరువులు ఇచ్చారని సమాచారం కూడా అనగా రసీదు కూడా ఇవ్వడం లేదని రైతులు తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు చిట్విలలో ధరలు విపరీతంగా ఉండడంతో అందరూ చిట్వేలి మండలంలోని రైతులు ఎక్కువ భాగం నెల్లూరుజిల్లాలోనిరాపూరు పొదలకూరు లాంటి ప్రాంతాల్లో వెళ్లి ఎరువులు తెచ్చుకుంటున్నారని విశ్వసనీయ సమాచారము వ్యవసాయ శాఖ అధికారులు నిర్లక్ష్యమే చిట్వేరిలో ఎరువుల అంగడి యజమానులు రెచ్చిపోవడానికి కారణం అవుతుందని రైతుకు అనేక రకాలుగా సబ్సిడీలు ప్రత్యేక రుణ సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం ఉంటే వీరు మాత్రం వారి పాలిట బస్మాసురుల్లాగా ప్రవర్తిస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ప్రజలు తీవ్ర స్థాయిలో ఆగ్రహ. వేశాలువ్యక్తం చేస్తున్నారు కచ్చితంగా రైతు భరోసా కేంద్రాలలో రైతుకు అన్ని రకాల ఎరువులను క్రిమిసంహారక మందులను అందుబాటులోకి తీసుకురావాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు



# కేంద్ర మంత్రిని కలిసిన గ్యాస్ డీలర్లు

**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** విజయవాడ నోవాటేల్‌లో జరిగినఏపీఎల్పిజిడిస్ట్రిబ్యూటర్స్అసోసియేషన్ఆధ్వర్యంలోకేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిరణదీప్ సింగ్ పూరిని కలిసారు. ఈ సందర్బంగా రాష్ట అధ్యక్షులుశ్రీనాథరెడ్డిఅన్నమయ్య జిల్లా మేధావుల సంఘం అధ్యక్షులు రాధాకృష్ణ బిజెపి అధికార ప్రతినిధి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు తోట శివ సాయి పిటిఎంచక్రవర్తి సివిసుబ్బారెడ్డి రాయలసీమసంయుక్త కార్యదర్శి మంత్రిలకుసన్మానంచేసివివిధ సమస్యల మీద ప్రధానమంత్రి ఉజ్జల యోజన పథకమును తొందరలో అమలు చేయాలని కోరడం జరిగినది. ఆవిన్నపానిమన్నించితొందర్లోప్రధానమంత్రిఉజ్వల కనెక్షన్‌లు వదులుతా మని హామీ ఇచ్చారని రాయలసీమసంయుక్తకార్యదర్శిసివిసుబ్బారెడ్డి తెలిపారు.



# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు




– 9 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు శనివారం బెంగుళూరుకు చెందిన డిఎంఎక్స్ ఐటీ సర్వీసెస్‌తోక్యాంపస్‌డ్రైవ్స్ నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.మొదటిగా హెచ్ఆర్ లక్ష్మీపతి,మేనేజర్ సిదేశ్వర కళాశాల కు విచ్చేసి విద్యార్థులకు కంపెనీ గురించి వివరించి వారు ఎంపికయిన తరువాత చేయాల్సిన పని గురించి వివరించారు. తరువాత విద్యార్థులకు అప్టిట్యూడ్ రౌండ్ నిర్వహించి 37 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని,గ్రూప్ డిస్కషన్ నిర్వహించి 16 మంది విద్యార్థులను ఎంపికచేసుకొని,చివరగాటెక్నికల్ రౌండ్ నిర్వహించి 9 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు. ఎంపికయిన విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్,క్లౌడ్ ఏఐ ఇంజనీర్ బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేటుగా పనిచేయాల్సిఉంటుందని,వారికిసంవత్సరానికి మూడు నుంచి నాలుగు లక్షల వరకు జీతం ఉంటుందని ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు. ఎంపికయినవిద్యార్థులనుకళాశాల చైర్మన్ఎం. ప్రభాకర్‌రెడ్డిఅభినందించారు.కార్యక్రమంలోడి ఎం ఎక్స్ మేనేజర్‌సిదేశ్వర,హెచ్ఆర్ లక్ష్మీపతి,కళాశా లప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి, ప్లేస్మెంట్ఆఫీ సర్‌కేదార్‌గౌరవ్,విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

– యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ హర్షం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** బెంగళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో యంగ్ ఇండియా ఫౌండేషన్ సేవాసమితి ఆధ్వర్యంలో పెద్దతిప్పసముద్రం మండలం,రంగసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశిబిరంలో భాగంగా గుండె సంబంధిత వ్యాధులు,క్యాన్సర్,దీర్ఘకాలిక కీళ్లు ఎముకల నొప్పితో బాధపడుతున్న వారికి వైదేహి ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింద న్నారు. ఇందులో సుమారు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 15 మందికి కంటి,మోకాళ్ల ఆపరేషన్లకు ఎంపికయ్యారన్నారు.వీరికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయిస్తామని డాక్టర్ లోకేష్ భరణి తెలిపారు.ఈ కార్యక్రమంలో పిటిఎం మండలం ఎంఈఓ గౌస్ పీర్,ఎస్.ఐ. హరిహరప్రసాద్,సెక్రటరీ శివ,ఆశా వర్కర్స్ జ్యోతి, సుజాత స్థానికులు, మహబూబ్ బాషా, సి.రవిశంకర్, నారాయణ మూర్తి,డి.శంకర భోజన వసతి మైక్ సెట్ రామాంజులు, రమేష్,కాళ్ళ శంకర్ కల్పించారు. యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు రెడ్డిబాషా పాల్గొన్నారు.

# ఆదిత్యలో అర్చివింగ్ సొల్యూషన్స్‌పై గెస్ట్ లెక్చర్



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఇన్స్టి ట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్(ఐఐసి)సహకారంతో"అర్చివింగ్ (ప్రాబ్లమ్స్, సొల్యూషన్ ఫిట్స్,అండ్ ప్రోడక్ట్ మార్కెట్ ఫిట్స్" అనే అంశంపై సీఎస్సీ, సీఎస్సీ(ఏఐ) ఏఐ అండ్ డీఎస్ బ్రాంచ్ తృతీయ సంవత్సరం విద్యార్థుల కోసం ఒక అతిథి ఉపన్యాసం నిర్వహించింది.శనివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామ లింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు సహా దాదాపు 250 మంది విద్యార్థులు,అధ్యాపకులు, ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తన ప్రసంగంలో,అర్చివింగ్ సొల్యూషన్ విజయవంతానికి తగిన ఉత్పత్తి మార్కెట్‌ను సాధించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.లక్ష్య ప్రేక్షకులు,వారి నొప్పి పాయింట్లు మరియు అర్చివింగ్ పరిష్కారం కోసం అవసరాలను అర్థం చేసుకోవలసిన అవసరాన్ని అతను హైలైట్ చేశారు. విద్యార్థుల్లో ఇన్నోవేషన్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడంలో ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) పాత్రను డాక్టర్ కె. సతీష్‌బాబు వివరించారు.అతిథి ఉపన్యాసం తరువాత తిరుపతిలోని ఐసీటీ సిస్టమ్స్ రిక్రూట్‌మెంట్ మేనేజర్ వి.గుణశేఖర్‌తో ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్ఓడీ -సీఎస్సీ-ఏఐ డాక్టర్ ఎం.రోషిణి,ఐఐసీ సమన్వయకర్త డాక్టర్ కె. సాయి వేణు ప్రతాప్,డాక్టర్ ఆర్.మహమ్మద్ షఫీ, హెచ్ఓడీ– ఏఐ అండ్ డీఎస్ డాక్టర్ కె.లక్ష్మయ్య, హెచ్ఓడీ–సీఎస్ఈ,వివిధ విభాగాల డీన్లు మరియు హెచ్ఓడీలు సమన్వయం చేశారు.విద్యా మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ యొక్క కొనసాగుతున్న ప్రయత్నాలలోఈచొరవభాగం.పరిశ్రమకు సంబంధించిన జ్ఞానం నైపుణ్యాలను విద్యార్థులకు అందించడం ద్వారా కళాశాల వారి ఉపాధిని మెరుగుపరచడం వాస్తవ ప్రపంచ సవాళ్లకు వారిని సిద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.పరిశ్రమ భాగస్వాములు,అతిథి ఉపన్యా సాలు,ఇంటర్న్‌షిప్‌లు ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసంతో సహకారంతో,కళాశాల వారు ఎంచుకున్న రంగాలలో అర్థవంతమైన ప్రభావాన్ని చూపడానికివినూత్నమైన,నైపుణ్యం కలిగిన సన్నద్ధమైన ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న గ్రాడ్యుయేట్‌లను ఉత్పత్తి చేయడానికి కట్టుబడి ఉంది.

# దళితులకు న్యాయం చేయండి సారు..?




ఎర్రి పాపయ గారి పల్లి బోర్డ్ (ఫైల్ ఫోటో)

**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలంలోని పాటూరు పంచాయతీ పరిధి లో గల యెర్రి పాపయ్య గారి పల్లి దళితులు మండల తహసిల్దార్ కు తమకు న్యాయం చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వివరాలోనికి వెళ్తే ఎర్రి పాపయ గారి పల్లి నుండి కాసులు గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్ళే రహదారిని కాదని దళితవాడలోని ఇళ్లను తొలగించి భారీ రహదారి చేయాలని కొంతమంది పలుకుబడి గల వ్యక్తులు ఈ మధ్యకాలంలో ఎమ్మార్వో వద్ద వెళ్లి అర్జీలు సమర్పించారు అని వారు వా పోయారు. గత 20 సంవత్సరాల నుండి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్నది తామేనని , ఏ రోజు ఎవరు ఈ ఆలయానికి వచ్చి పూజలు నిర్వహించిన దాఖలాలు లేవని, ఆలయం పూర్తిగా శిథిలావస్థలో ఉందని అయినప్పటికీ పట్టించుకున్న వారే కరువయ్యారని వారు అన్నారు. ఇప్పుడు ఈ రహదారి సుమారు 12 అడుగులు వెడల్పు ఉన్న అది కాదని 40 ఆడుగుల రోడ్డు వేయమని అధికారు లపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. రోడ్డు ప్రక్కన ఉన్న దళితుల ఇండ్లను తొగించాలని ఈ ప్రయత్నాలు చేస్తున్నారు అని నివసించే వారు అంటున్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఉన్న ప్రధాన రహదారి ఇది కాదు అని, శివరామపురం గ్రామంలో నుండి దారి ఉందని గ్రామంలో వెళ్లేందుకు వీలుగా లేనందున భూమి గల వ్యక్తి ప్రస్తుత రహదారిని తన పొలం చివరలో కేటాయించాలని గ్రామ ప్రజలు అంటున్నారు. ఒకవేళ శాశ్వత రహదారి వేయాలని అధికారులు ఉన్న లక్ష్మీనరసింహస్వామి ఆలయం దగ్గర నుండి మొదలుకొని వేయాలని లేకుంటే రహదారిని అడ్డుకుంటామని స్థానికులు అంటున్నారు. స్వలాభం కోసమే ఈ రహదారి ప్రస్తుతం వెలుగులోనికి వచ్చిందని వారి ఆరోపణ. ఉత్సవాల సమయంలో మాత్రమే ఈ ఆలయానికి వచ్చేభక్తులుకి ఉన్న రహదారి సరిపోతుంది , కొని సంవత్సరాల నుండి ఆలయానికి వెళ్లేందుకు



ఆలయానికి వెళ్ళే రహదారి

ఉన్నరహదారిఇప్పుడుకొత్తగా వెడల్పు చేసి రహదారి నిర్మించాలన్న ఆలోచన కొంతమంది పలుకుబడి, రాజకీయం, ఆర్థికంగా ఉన్నవారు ఆలోచించడం ఏమిటో వింతగా ఉందని అక్కడ ప్రజలు విమర్శిస్తున్నారు. దళితవాడ ని ఖాళీ చేసే దిశగా ముందుకు పోవడంఎంతవరకుసమంజసమనివారు అంటున్నారు. రాజకీయంగా ఆర్థికంగా ఉన్నవారు ఎంతో ఆక్రమించి ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపట్టి ఉన్నారు అటువంటి వారిపై ఆరోపణ చేసే ధైర్యం ఈ రోడ్డు విషయంలో అడిగే నాయకులు ఉందా.? దీనిగురించిఅర్జీని తహసిల్దార్ కి ఇవ్వడం జరిగింది . దీనిపై పూర్తిగా విచారించి తగు న్యాయం చేస్తానని తమకు హామీ ఇచ్చారని అర్జీదారులు అన్నారు.

# నియోజకవర్గ ఎంపీ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసిన యూత్ అధ్యక్షుడు ,వింగ్ అధ్యక్షుడు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** వైయస్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయిలో నూతన నామినేటెడ్ పదవులు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా ఓబుల్ రెడ్డికి, అదేవిధంగా పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడిగా డి .లక్ష్మీనారాయణ రెడ్డికి రావడం జరిగింది. వీరిద్దరూ ఒంటిమిట్ట మండలానికి చెందిన వారే. ఈ నేపథ్యంలో నూతన పదవులకు సహకరించిన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి , ఇరగమిరెడ్డి. సుబ్బారెడ్డికి నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు డి .లక్ష్మీ నారాయణ రెడ్డి శనివారం ఆకేపాటి ఎస్టేట్లో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేసిపార్టీఅధిష్టానంతమకుకట్టబెట్టినపదవులకున్యాయం చేసి అందుకు సహకరించిన తమ నాయకుల సలహాల మేరకు ముందుకు వెళ్లి ప్రయాణంసాగిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేయడం జరిగింది.

# మార్చి 1న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహణ



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పరిధిలోని అనంతపురంగంగమ్మ జాతర ఉత్సవాలు పురస్కరించుకొని యువతకు జిల్లా స్థాయివాలీబాల్‌పోటీలు నిర్వహి స్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మణికంఠ తెలియ జేశారు. జిల్లా పరిధిలోని 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాలు వయసు గల యువత పోటీలలో పాల్గొనవచ్చునని వివరించారు. మార్చి 1వ తేదీన వాలిబాల్ టోర్నమెంట్ ను బంగ్లా వద్ద ఉన్న ప్రభుత్వ జూనియర్ కళా శాల గ్రౌండ్ నందు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి, ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జిల్లా యువత పాల్గొని తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని యువత తమ ప్రతిభను నిరూపించు కోవాల్సిందిగా సూచించారు.మరన్ని వివరాలకు 9182382644, 9966227791 సంప్రదించ వచ్చునన్నారు.

# జెవివి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ప్రభు చరణ్ మాట్లాడుతూ 1857 నాటి మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధానికి 10 ఏళ్ల ముందే బ్రిటిష్ దుష్ట పాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని అన్నారు.1846 జూన్ నెలలో మొదలైన నరసింహారెడ్డి తిరుగుబాటు 1847 ఫిబ్రవరి 22న ఆయన మరణంతో ముగిసిందన్నారు. మాతృదేశంలోని ప్రజలను బానిసలుగా చేసి దేశ సంపదను దోచుకుంటున్న తెల్లదొరలను ఎదిరించిన ఏకైక ప్రజా పాలెగాడు నరసింహారెడ్డి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, ఉపాధ్యాయులుపుష్పలత,ఉమాదేవి,వెంకటేశ్వర,నాగేశ్వర్,విద్యార్థులు పాల్గొన్నారు.



# పుష్పగిరిలో అన్నదానం

## జిల్లా నలుమూల నుంచి పాల్గొన్న భక్తులు



వల్లూరు, మేజర్‌న్యూస్ : మహా పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో శనివారం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించిన ఈవో శ్రీనివాసులు, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి పుష్పగిరి పుణ్యక్షేత్రంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిని దర్శించుకుని అన్నదానమును ప్రారంభించారు, ఎక్కడెక్కడ నుంచో పుష్పగిరికి వస్తున్న భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు, ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ పుష్పగిరికి వస్తున్న భక్తుల కోసం ప్రతి శనివారం దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు, దేవస్థానంలో ప్రతివారం అన్నదానం నిర్వహించుటకు శనివారం భక్తులు ఇచ్చిన విరాళము 22,360 రూపాయలు అన్నారు, వచ్చిన విరాళమును అన్నదాన సేవింగ్ అకౌంట్ ఇండియన్ బ్యాంకులో జమ చేయడం జరిగిందన్నారు, దేవస్థానంకు గాని, అన్నదానం కొరకు గానీ ఎవరైనా భక్తులు విరాళము ఇవ్వదలచుకుంటే రసీదు కచ్చితంగా పొందాలని తెలిపారు, 300 మంది అన్నదానంలో భక్తులు పాల్గొన్నట్లు తెలిపారు..

# అల్లాడుపల్లె వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు



చాపాడు మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రసిద్ధి చెందిన అల్లాడుపల్లె వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఉత్సవాలు రంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. శనివారం 3వ రోజు శ్రీ వీరభద్ర స్వామి వారు సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ భద్రకాళి మాత సమేత వీరభద్ర స్వాములకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వీరభద్ర స్వాముల వారితో పాటు మహాగణపతి, శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, త్రిశూలేశ్వర స్వామి, చండీశ్వర స్వాముల వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వీరభద్ర స్వాముల వారికి ఆలయ కమిటీ చైర్మన్ పివి నారాయణ యాదవ్ తో పాటు అర్చకులు నరేంద్ర శర్మ, నాగ శివప్రసాద్ శర్మ, భరత్ కుమార్ శర్మ, రామ గోవిందయ్య శర్మ , ఆలయ ఈవో శ్రీనివాస్ గౌడ్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ప్రాజెక్టుల ప్రాంతీయ మహాసభను జయప్రదం చేయండి

పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రాష్ట్ర రైతుల ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే సిపిఐ సంకల్పమని పోరుమామిళ్ల మండల సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలోని. సీపీఐ , బికేఎంయు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22,, 23 ,24 ,తేదీలలో కడప నగరంలో జరుగు ప్రాజెక్టుల రాయలసీమ, పశ్చిమ ప్రకాశం, ఉత్తర నెల్లూరు జిల్లాల ప్రాంతీయ మహాసభకు రైతులు హాజరైనారు. ఈ మహాసభలో కరువు పీడిత రాయలసీమ, పక్షిమ ప్రకాశం, ఉత్తర నెల్లూరు జిల్లాల సాగు, త్రాగునీటి అవసరాలు, ప్రాజెక్టుల పూర్తికి నిధులు, ప్రాజెక్టులకు నికర జలాల ఆవశ్యకత, అంతః రాష్ట్ర నీటి వివాదాలు, పాలక ప్రభుత్వాల వైఖరి, పరిష్కార మార్గాలు తదితర ముఖ్య అంశాలపై చర్చించి, భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ఈ మహాసభలో ఉద్యమ కార్యాచరణ చేసుకొని ముందుకెళ్లాలని అన్నారు .ఫిబ్రవరి 22 శనివారం ఉదయం 10 గంటలకు కడప నగరం నందుగల హరిత ఫంక్షన్ హాల్ లో ప్రాంతీయ ప్రాజెక్టుల మహాసభ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ, , జాకోబ్ చెన్నయ్య , ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా పిరయ్య, ఓబులేసు, రైతు సంఘం నాయకులు శ్రీనివాసులు , రామకృష్ణ, వెంకట సుబ్బయ్య, షాహిద, విశ్వాసమ్మ, బాలమ్మ, చాంద్, మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవకు అంకితభావంతో సేవలందించిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం అజాద్

## నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్..



కడప, మేజర్‌న్యూస్ : సమాజ సేవకు అంకితభావంతో సేవలు అందించిన మహనీయుడు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ భారతదేశంలో విద్య పునాదిని స్థాపించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అబ్దుల్ ఖాన్ కొనియాడారు. ఈ సందర్భంగా శనివారం కడప నగరం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు భారత మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ గారి 67వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్ మౌలానా అబుల్ కలాం అజాద్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆజాద్ స్వదేశీ (స్వరాజ్యం) ఉత్పత్తులను ప్రోత్సహించడం భారతదేశానికి స్వరాజ్ ( స్వరాజ్యం ) లక్ష్యాన్ని ప్రోత్సహించడం వంటి గాంధీ ఆదర్శాలకు తనను తాను అంకితం చేసుకున్నారు .1923 వ సంవత్సరం లో 35 సంవత్సరాల వయస్సులో,ఆయన భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన అతి పిన్న వయస్కుడు. 1920 అక్టోబర్‌లో, బ్రిటిష్ వలస ప్రభుత్వం నుండి సహాయం తీసుకోకుండానే ఉత్తరప్రదేశ్‌లోని అలీఘర్‌లో జామియా మిలియా ఇస్లామియాను స్థాపించడానికి ఫౌండేషన్ కమిటీ సభ్యుడిగా ఆజాద్ ఎన్నికయ్యారు . 1934లో విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని అలీఘర్ నుండి న్యూఢిల్లీకి మార్చడంలో ఆయన సహాయం చేశారన్నారు.విశ్వవిద్యాలయం యొక్క ప్రధాన ప్రాంగణానికి ప్రధాన ద్వారం (గేట్ నంబర్ 7)ఆయన పేరు మీద పెట్టబ డిందన్నారు. 1931లో ధరసన సత్యాగ్రహం యొక్క ప్రధాన నిర్వా హకులలో ఆజాద్ ఒకరు అని, మరియు ఆ కాలంలో అత్యంత ముఖ్య మైన జాతీయ నాయకులలో ఒకరిగా ఎదిగారన్నారు.హిందూ-ముస్లిం ఐక్యతకు మరియు లౌకికవాదం సోషలిజాన్ని సమర్థించారన్నారు. 1940 నుండి 1945 వరకు ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచే శారన్నారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ బండి జకరయ్య ,సీనియర్ నాయకులు సత్తార్, సిరాజుద్దీన్ విజయ భాస్కర్, నగర డివిజన్ ఇన్చార్జులు హమీద్ ఆబిద్, కమాల్, అసిఫ్ ఖాన్,ప్రసాద్,మహిళా నాయకురాలు సంధ్య ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : శ్రీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వర్ధంతి సందర్భంగా పోరుమామిళ్ల లోని కృష్ణ శారదడిగ్రీ కళాశాల నందు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మరియు మాజీ ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ. 1806 నవంబర్ 24 వ జన్మించారన్నారు అప్పటి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారి అరాచక పాలనకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారన్నారు. 1857 నాటి సిపాయుల తిరుగుబాటు కు ముందే స్వాతంత్ర ఉద్యమాన్ని రాయలసీమ లో పోరాటం ద్వారా ముందుకు వచ్చిన నాయకుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అయితే ఆయన పోరాటపటిమను గత ప్రభుత్వాలు సరిగా వెలుగులోకి తీసుకురాకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఇప్పటికైనా నేటి తరానికి ఆయన పోరాటపటిమను ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలన్నారు. ప్రతి జిల్లా మరియు మండలాల్లో ఆయన కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ శారద కళాశాల అధ్యాపకులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాతో ఉద్యోగ అవకాశాలు

## ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్ : జాబ్ మేళాతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి తెలిపారు శనివారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో సుబ్రోస్ లిమిటెడ్ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ ఆధ్వర్యంలో జావ్ మేళా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ప్రముఖ థర్మల్ ప్రొడక్ట్స్ కంపెనీ అయిన సుబ్రోస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్, కామలాపురం లో విజయవంతంగా క్యాంపస్ నియామక డ్రైవ్ నిర్వహించమన్నారు . 1985 నుంచి సుబ్రోస్ వివిధ పరిశ్రమలకు పూర్తిస్థాయి థర్మల్ సిస్టమ్ పరిష్కారాలను ఉత్పత్తి చేస్తోందనారు నిరుద్యోగ యువత ఎక్కడ జాబ్ మేళా నిర్వహించిన పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందేందుకు వినియోగించుకోవాలన్నారు ఈ క్యాంపస్ లో ఇంకా చాలా యువతకు ఉద్యోగాలు వచ్చేందుకు జాబ్ మేళాలో నిర్వహిస్తామన్నారు. రాబోవు కాలంలో అధిక సంఖ్యలో కంపెనీలు పాల్గొనేందుకు కృషి చేస్తామన్నారు. ఈ నియామక ప్రక్రియలో కమలాపురం పాలిటెక్నికల్ తోపాటు ఇతర పాలి టెక్నిక్ కాలేజీల విద్యార్థులు కూడా పాల్గొన్నారని తెలిపారు. వీరిలో ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, కడప, ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రొద్దుటూరు, మరియు ఎస్వీసీఎమ్ పాలిటెక్నిక్, బద్వేల్ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. నియామక ప్రక్రియలో లిఖిత పరీక్ష మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయని తెలిపారు. ఈ ప్రక్రియను సుబ్రోస్ లిమిటెడ్ యొక్క హెచ్ఆర్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించరాని ఆయన తెలిపారు. ఈ ఇంటర్వ్యూ ప్రక్రియ తర్వాత మొత్తం 29 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందారని తెలిపారు

# డపలో మైనర్ డ్రైవింగ్ పై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్ : ట్రాఫిక్ సిఐ జావేద్



కడప, మేజర్ న్యూస్ : మైనర్ డ్రైవింగ్ చేస్తున్న విద్యార్థులకు ట్రాఫిక్ సిఐ జావిద్ ఆధ్వర్యంలో మైనర్ విద్యార్థులకు అవగాహన చేసి రాస్ డ్రైవింగ్ చేస్తున్న విద్యార్థులను పోలీసులు తనిఖీలు చేసి గుర్తించి.16 బైక్ లు సీజ్, ఎంవీఐ చట్టం ద్వారా చర్యలు తీసుకుంటామని హెచ్చరికచేశారు. శనివారం ఈ సందర్భంగా ట్రాఫిక్ స్టేషన్లో డ్రైవింగ్ చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు మైనర్లకు బైక్ ఇచ్చేముందు ఆలోచించాలన్నారు. ఇటీవల కాలంలో మైనర్ డ్రైవింగ్ వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరుగున్నాయన్నారు. స్కూల్ యాజమాన్యాలు, ఇతర విద్యా సంస్థలు మైనర్ డ్రైవింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

# వేముల మండలంలో త్రాగునీటి సమస్య లేకుండా చూడండి : ఎంపీపీ, జడ్పీటీసీ

## అధికారులు సమయ పాలన పాటించాలి




**వేముల మేజర్‌న్యూస్:** రాబోయే వేసవి కాలం దృష్ట్యా వేముల మండలంలో ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి అని అధికారులను వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, వేముల జడ్పీటీసీ కొకటం వెంకట బయపురెడ్డి ఆదేశించారు. శనివారం ఉదయం వేముల మండలంలోని స్థానిక వేములలో ఉన్నటువంటి మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశంను ఎంపిడిఓ మల్లికార్జున రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశానికి వేముల జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని శాఖల పై సమీక్ష నిర్వహించారు. ముందుగా వైద్య ఆరోగ్యంపై వైద్యురాలు అఫ్రిన్ వివరించారు. అనంతరం వ్యవసాయం, ఉద్యాన శాఖలపై మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి మాట్లాడుతూ వేముల మండలం వ్యాప్తంగా రైతులు తమ విశిష్ట సంఖ్యను స్థానిక ఆర్ఎస్‌కే అసిస్టెంట్లు వద్ద నమోదు చేసుకోవాలని అందుకు ఈ నెల 27వ తేది చివర తేది అని అన్నారు. అంతే కాకుండా ఆయా ఆర్ఎస్‌కె కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని కావాల్సిన వారు ఉపయోగించుకోవాలన్నారు. పలువురు సభ్యులు గతంలో పాడ నిధులతో రైతులకు వాటర్ క్యారింగ్ పైపుల కోసం డీడీలు అందజేశామని ఇంతవరకు పైపులు ఇవ్వలేదని ఈ విషయాన్ని పలుసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయినప్పటికి స్పందనలేదని పేర్కొన్నారు, సకాలంలో రైతులకు వాటర్ క్యారీయింగ్ పైపులు ఇవ్వకపోతే ధర్నా చేస్తామని తెలిపారు, స్పందించిన ఏవో ఈ విషయాన్ని పై అధికారులతో మరోసారి చర్చిస్తామన్నారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ హసీనా శ్రీ సంక్షేమ శాఖ, అంగన్వాడి పై వివరించారు. అలాగే మండల పంచాయతీరాజ్ ఏ ఈ అబ్దుల్లా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని, అలాగే జడ్పిటిసి నిధులతో దాదాపు 20 లక్షల నిధులతో వేముల, దుగ్గన్న గారి పల్లి, పలు గ్రామాల్లో ప్రహరీ గోడలు త్రాగునీటి సమస్యలు పనులు చేపట్టామన్నారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ అయిన త్రాగునీటి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తె వెంటనే పరిస్కరిస్తామని తెలిపారు.అలాగే ఇన్చార్జి ఏపీఓ మధు మాట్లాడుతూ ఉపాధి నిధుల ద్వారా ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తున్నామని, మండల వ్యాప్తంగా మూగజీవాలకు షెడ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ వేముల మండలం వ్యాప్తం గా మహిళలకు పుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లపై రాయితీలు అందిస్తున్నాం అని,అలాగే మండల వ్యాప్తం గా ప్రతి ఒక్క గ్రూప్ కి విరివిగా రుణాలు అందిస్తున్నామన్నారు. ఎవరైనా తమ సిబ్బంది అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అలాంటి వారిని తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం, విద్య శాఖ, హౌసింగ్, పీబీసీ కాలువ, వెటర్నరీ,సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై సమీక్షించారు.అనంతరం వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, వేముల జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి సమయ పాలన పాటించాలన్నారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని శాఖలలో ఇన్చార్జులు సంవత్సరాలుగా తిష్ట వేశారని పూర్తి స్థాయి అధికారులను నియమించాలని తెలిపారు. రాబోయే మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు, డ్వాక్రా మహిళలకి ప్రత్యేక ఆటల పోటీలను ఏర్పాటు చేయాలని వారికి బహుమతులను ఎంపీపీ,జడ్పీటీసీ సొంత నిధులతో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే వేముల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం లోని విద్యార్థులకు వేసవి కాలం దృష్ట్యా వారికి కావాల్సిన పురిఫైడ్ డ్రింకింగ్ వాటర్‌ను తన సొంత నిధులతో అందిస్తానని వేముల జడ్పీటీసీ పేర్కొన్నారు. అలాగే జూనియర్ కళాశాల మరమ్మతులకు సంబంధించి పలు తీర్మానాలను కలెక్టర్‌కి పంపిస్తామని పేర్కొన్నారు. అలాగే గ్రామాలలో రైతులకు ఉదయం పూట వ్యవసాయ కరెంట్ అందజేయాలని అలాగే గ్రామాలలో కోత లేని విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. సమావేశం అనంతరం అధికారులకు ప్రజా ప్రతినిధులుకు ప్రజలకు పత్రిక విలేఖర్లకు ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇందిరా రాణి ,మండల ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, లీలావతి, ఎంపీటీసీలు బాబ్జాన్,లక్ష్మీదేవి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీర,మండల అధికారులు చెన్నారెడ్డి,అబ్దుల్లా,రమేష్ రెడ్డి, శశికళ, అఫ్రిన్, పద్మావతి, సర్పంచ్‌లు చెన్నారెడ్డి, నిర్మల, అర్జున్, శ్రీనివాసులు, ఎంఈఓ రఫిక్, శశి, అల్లురయ్య, సులోచన, వెంకటేష్, వీరయ్య, గురప్ప, ఉమాదేవి, హసీనా ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# పీపుల్ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి : ఎంపీడీవో వీర కిషోర్



చాపాడు మేజర్‌న్యూస్ : అందరి జీవితాలలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీపుల్ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో వీర కిషోర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పత్రిక ప్రకటనలో ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యముతో ప్రతి ఇల్లు పేదరికం నిర్మూలించి ఆర్థికముగా, సామాజికముగా బలోపేతం చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తుందన్నారు. దారిద్రరేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను అనుసరించి ఫిబ్రవరి 20వ తేదీ నుండి మార్చి 2వ తేదీ వరకు సర్వే చేపట్టి వివరాలను ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అలాగే పక్కా గృహము, విద్యుత్ సౌకర్యము, ఎల్పిజి గ్యాస్ స్థిర,చర ఆస్తులు లేని వారిని గుర్తించి ప్రభుత్వ పథకాలకు అర్హులుగా చేర్చాలన్నారు. గ్రామ/ వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారంను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే ద్వారా అందించే వివరాల ద్వారా ప్రస్తుతం లబ్ధి పొందుతున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి అడ్డంకి ఉండదన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. రాష్ట్రంలో జీరో ప్రాపర్టీని సాధించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉగాది నాడు ప్రవేశ తలపెట్టిన పి -4 పాలసీ అమలుపై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో జిల్లావ్యాప్తంగా ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వేను మండల స్థాయిలోని ప్రతి పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది సవర్ద వంతముగా నిర్వహించాలని సూచించారు.

# బంగారు వస్తువులు పోగొట్టుకున్న బాధితులకు అప్పగించిన ఆర్టిసి కండక్టర్..!

## కండక్టర్ కె.వి రమణాను అభినందించిన డిఎం



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ డిపోకి చెందిన హెయిర్ బస్సు కడప నుండి బద్వేల్‌కి వస్తుండగా మహిళ ప్రయాణకురాలు కడప నుండి లింగాలకుంటకు టికెట్ తీసుకొని తమ గ్రామానికి చెందిన స్టేజి వచ్చిన వెంట బస్సు దిగిపోవుచు ఆమెకు సంబంధించిన పర్సు మరచిపోవడం గమనించిన ఆర్టీసీ కండక్టర్ కె.వి.రమణ వద్ద ఉంచుకోవడం జరిగినది. ఆమె ఇంటికి పోయిన తరువాత పర్సు చూసుకొని లేని విషయం గమనించి వెంటనే బద్వేల్‌లో ఉన్న కుమారుడు అజిత్ కుమార్ రెడ్డికి ఫోన్ చెసి విషయం చెప్పగా సదరు వెంటనే బస్టాండ్ కు వచ్చి బస్సు కండక్టర్ కె.విరమణను అడుగగా నావద్దనే యున్నది అర్నింగ్ సెక్షన్‌లో అందజేస్తామని పోవుచున్నాను అని చెప్పగా ఆ పర్సు మా తల్లి గారిదని ఆమె బస్సులో పోగొట్టుకున్న విషయం నాకు ఫోన్ ద్వారా తెలుపగా వచ్చినాను అని చెప్పగా కండక్టర్ డిపో మేనేజర్ ఫోన్ ద్వారా విషయం తెలుపగా నేను, ఎస్టియు మల్లెం కొండకు రూట్ సర్వేకు పోవుచున్నాను అక్కడ సెక్యూరిటీ బ్రాంచి యందు ఇవ్వమని డిఎం చెప్పగా పర్సు పోగొట్టుకున్నవారిని సెక్యూరిటీ బ్రాంచి వద్దకు తీసుకుని వచ్చి పర్సును కానిస్టేబుల్ జిఆర్ఎస్ రెడ్డి గారికి పర్సు ను అప్ప చెప్పగా పర్సును ఓపెన్ చేయగా తులం రెండు జతల బంగారు కమ్మలు యున్నవి వెంటనే జి ఆర్ ఎస్.రెడ్డి పర్సులో కమ్మలు యున్న విషయం డి.ఎం.కు తెలుపగా నేను అందుబాటులో లేను హెడ్ కానిస్టేబుల్ పిలిపించి పర్సు పోగొట్టుకున్నవారి ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు, బస్సు టికీట్ వారి స్టేట్మెంట్ తీసుకొని పర్సును పోగొట్టుకున్న వారికీ మీ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ గారి చేతులు మీదుగా ఇవ్వమని బియం తెలిపారని సంబంధిత అధికారి తెలపగా నాకు తెలుపగా వెంటనే నేను వచ్చి పోగొట్టుకున్న వారికీ పర్సును అందజేశారు. ఆర్టీసీ బస్సులు పోగొట్టుకున్న బంగారు వస్తువులు అప్పజెప్పినందుకు వారు కండక్టరుకు ధన్యవాదాలు తెలిపారు.

# తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

## ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: దేశంలోనే తొలి స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్థంతిని కాంగ్రెస్ నాయకులు శనివారం వేంపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ క్రీస్తుశకం 1857లో ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం జరగ్గా అంతకు 10 సంవత్సరాల ముందే 1847 లోనే నరసింహా రెడ్డి ఆంగ్లేయుల దుష్ట పాలన పై తిరుగుబాటు చేసి వీర మరణం పొందాడన్నారు. 1847 ఫిబ్రవరి 22 వ తేదీన కోవేలకుంట్ల వద్ద జుర్రేటి వాగు ఒడ్డున రెండు వేల మంది ప్రజల సమక్షంలో నరసింహా రెడ్డి ని ఆంగ్లేయులు ఉరి తీసి ఆయన తలను కొయిలకుంట్ల కోట గుమ్మానికి 30 ఏళ్ల పాటు వ్రేలాడదీశారని దీనిని బట్టి నరసింహా రెడ్డి ఆంగ్లేయులకు సింహ స్వప్నంగా వుండేవాడని స్పష్టమవుతోందన్నారు. ఆయన పోరాట పటి మ, వీరత్వం, పౌరుషం ప్రతి తెలుగు వాడికి,ప్రతి భారతీయుని కి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,రమణ,నాగరాజు,వినయ్,వేమా రాజా,బద్రి, వెంకటేష్, మహబూబ్ బాషా, రవి తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి



చెన్నూరు, మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని జిల్లా పంచాయతీ శాఖ అధికారి రాజ్యలక్ష్మి అన్నారు. పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని చెన్నూరు రామనపల్లి కొండపేట గ్రామాలలో ఈఓఎ ఆర్డీ సురేష్ బాబుతో కలిసి స్వయంగా చీపురుపట్టి రోడ్లను ఊడ్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళ ముందు ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాల పరిశుభ్రత పాటించినట్లుయితే ఎటువంటి అనారోగ్యలకు గురికాకుండా ఉంటారన్నారు.అంతేకాకుండా ఇంటి ముందు మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పారిశుద్ధంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటింటికి వెళ్లి తడి చెత్త పొడి చెత్త సేకరణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మూడు గ్రామాలలోని వర్మీ కంపోస్టు ఎరువుల కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గురువేశ్వరరావు,జగదేశ్వర్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి,హరిత రాయబారులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో కూడిన విద్యను అందించాలి

## ఐటిసి ప్రథం జిల్లా కోఆర్డినేటర్ స్వరూప రాణి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: అంగన్‌వాడి కేంద్రాల్లో పిల్లలకు అవగాహనతో కూడిన విద్యను అందించేందుకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలనిఐటీసీప్రథం జిల్లా కోఆర్డినేటర్ స్వరూప రాణి అన్నారు శనివారం మండల కేంద్రమైన రాజుపాళెం లోని జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న అంగన్ వాడి కార్యకర్తల జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఐటిసి ప్రథం జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను అమలు చేయడంలో అంగన్ వాడి కార్యకర్తల బాధ్యత ఎంతో ఉందన్నారు ప్రీస్కూల్ చిన్నారులకభవిష్యత్తు పునాదికి ఆటపాటలతో పాటు మంచి బోధనతో కూడిన విద్య ఇక్కడి నుంచే ప్రారంభం కావాలన్నారు అభినయ గీతాలను పాడించారు అంగన్ వాడి కార్యకర్తలను గ్రూపుల వారీగా విభజించి గర్భవతి మహిళల ఆహ్వానం సీమంతం పుట్టినరోజు అన్నప్రసాన తదితర వేడుకలను ఎలా చేయాలనే విధానాన్ని ఆచరణాత్మకంగా వివరించారు ప్రీస్కూల్ సంసిద్ధత గ్రాడ్యుయేషన్ డేను జరిపారు అనంతరం లెర్నింగ్ మెటీరియల్‌ను అంగన్ వాడి కార్యకర్తలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామస్వామి రెడ్డి డిఆర్పీలు శ్రీనివాసులు రెడ్డి కిషోర్ కుమార్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయేశ్వరి లక్ష్మీదేవి అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

**గత ప్రభుత్వం అసమర్థత వల్ల నీటి సమస్య కు ప్రధాన కారణం మండల ఇన్చార్జి మహేష్ రెడ్డి**



చక్రాయపేట, మేజర్‌న్యూస్: మండలం లోనీ పలు గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారం కోసం పలువురు ప్రజలు నాగుల గుట్ట పల్లి లో టిడిపి మండల ఇన్చార్జి తాళ్ళపల్లి మహేష్ రెడ్డి తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ లో ప్రజలు తన దృష్టికి తీసుకుని వచ్చారు. గత ప్రభుత్వాలు చేతకానితనం వల్ల ఇద్దరు ముఖ్యమంత్రులు ఉన్న మన ప్రాంతానికి నీటి సమస్య రావడం మన దౌర్భాగ్యం అని కచ్చితంగా మండలం లో నీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులు కు తెలిపారు.దీనితో ప్రజలు పలురకాల సమస్య లు ను తన దృష్టికి తీసుకెళ్లారు తను సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేస్తాం అని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గణేష్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆంజనేయులు,ఎద్దుల చంద్రలతో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానానికి దాత విరాళం

**గండి దేవస్థానం ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ**



వేంపల్లె, మేజర్ న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం నిత్యాన్నదానానికి దాత విరాళం అందజేసినట్లు ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ తెలిపారు. శనివారం ప్రొద్దుటూరుకు చెందిన దాత మలిశెట్టి కొండన్న, వీరి భార్య రామసుబ్బమ్మ జ్ఞాపకార్థం రూ.50116 లు నగదును విరాళం అందజేశారు. అనంతరం స్వామి వారి ప్రత్యేక దర్శనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లోనే గండి దేవస్థానం ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమని, భక్తుల కోసం ఏర్పాటు చేసిన నిత్యాన్నదానానికి దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేసి, స్వామి వారి భక్తిక ప్రీతి పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ వెంకట సుబ్బయ్య, అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, పేర్ల కొండారెడ్డి, ఆలయ సిబ్బంది షరీఫ్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన - ముడమాల ప్రభాకర్ రెడ్డి



అట్లూరు, మేజర్‌న్యూస్: బద్వేల్ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త , ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి జన్మదినం సందర్భంగా పోరుమామిళ్ల లోని వైసీపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆయనను కలిసి శాలువా కప్పి భారీ గజమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ముడమాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు ప్రజాసేవ చేస్తున్న ఆయనకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలను ఇవ్వాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ముడమాల బాలముని రెడ్డి, అందూరి రామకృష్ణారెడ్డి, పొన్నవోలు బ్రహ్మానంద రెడ్డి, రొండా మాధవరెడ్డి, రాజవోలు వెంకటసుబ్బారెడ్డి, రాజారెడ్డి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా కార్మిక అధ్యక్షునిగా చల్లా బాలాజీ నియామకం

**పలువురు అభినందనలు**



వేంపల్లె, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడిగా వేంపల్లెకి చెందిన చల్లా బాలాజీ నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ అధిష్ఠానం సంబంధిత వివిధ అనుబంధ విభాగాలు నియోజకవర్గ అధ్యక్షులను ప్రకటించింది. చల్లా బాలాజీని ఆ పార్టీ నియోజకవర్గ కార్మిక విభాగం అధ్యక్షుడిగా వైకాపా అధిష్ఠానం నియమించింది. దీంతో పలువురు పార్టీ నేతలు, ఆయా విభాగాల అధ్యక్షులు, వివిధ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు సంతోషంగా ఉందని, అలాగే పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.వి సతీష్ కుమార్ రెడ్డి, వేంపల్లె జడ్పిటిసి రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మండల సాధారణ సర్వసభ్య సమావేశం




జమ్మలమడుగు (మైలవరం)మేజర్‌న్యూస్:మైలవరం మండల పరిషత్ కార్యాలయం నందు శ్రీమతి సి.సావిత్రి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశము జరిగినది. రాబోవు వేసవిని దృష్టిలో ఉంచుకొని మండలంలో ఎక్కడ త్రాగునీటి సమస్య లేకుండా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని అధికారులను సి.సావిత్రి మండల పరిషత్ అధ్యక్షురాలు ఆదేశించడం జరిగినది. ఈ సమావేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, పంచాయతీరాజ్, విద్య, వైద్య ,నీటిపారుదల, విద్యుత్ శక్తి, రెవిన్యూ, పి 4 సర్వే ,గ్రామాల్లో పారిశుద్ధ్యం తదితరవిషయంల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో రామచంద్ర రెడ్డి, మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు మండలంలోని అధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.

# భూముల ఆన్లైన్ సమస్యలను వెంటనే పరిష్కరించండి

**అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు**



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలంలోని రైతుల యొక్క భూముల ఆన్లైన్ కొరకు దరఖాస్తు చేసుకొని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నను ఆన్లైన్ చేయడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల ప్రసాదరావు పేర్కొన్నారు. ముఖ్యంగా పుల్లివీడు.యరసాల. టి.వల్లగిరిగెల, టేకూర్ పేట.సంచర్ల. గానుగపెంట. సిద్దవరం. గ్రామ పంచాయతీలలో ఆన్లైన్ కొరకు దరఖాస్తులు చేసుకొని చాలా రోజుల నుండి రైతులు తిరుగుతున్న ఆన్లైన్ జరగడంలేదని తెలిపారు. గ్రామపంచాయతీలలో వీఆర్వోలు లక్షల రూపాయలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని రైతులు వారి సమస్యలను దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. .మండలంలో దాదాపు 1200 రైతుల దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని పాల్గొన్నారు. పలు విషయాల పైన అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామన్నారు

# చాపాడు పోలీస్ స్టేషన్‌కు ట్రైనింగ్ డీఎస్పీగా భవాని



చాపాడు, మేజర్ న్యూస్ : చాపాడు పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా శనివారం నుండి ట్రైనింగ్ డీఎస్పీ విధులు నిర్వర్తించనున్నారు. ఆర్పీపీ కి చెందిన భవాని గతంలో చాపాడు మండలంలో డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ నీతి, నిజాయితీకి మారుపేరుగా నిలిచి గత సంవత్సరంలో రాసిన గ్రూప్-1 పరీక్షల్లో డిఎస్పీగా ఎంపిక అయ్యారు.

# రైతులు యూరియా వినియోగించుకొండి ఏఎఓ రామక్రిష్ణ



గోపవరం, మేజర్ న్యూస్: బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం రాచాయ పేట రైతుసేవా కేంద్రంలో యూరియా పుష్కలంగా ఉంది రైతులు వినియోగించు కొండి అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ప్రతి రైతు చేయించుకోవాలని ఏఎఓ రామకృష్ణయ్య తెలిపారు అలాగే రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి రిజిస్టర్లును వెరిఫై చేసారు, రైతు సేవా కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, ఎరువులు కూడా రైతు, భూమి పాసుబుక్, ఆధార్, సెల్ నెంబర్ తీసుకొని అమ్మకాలు చేసి డిబిటీ ఉన్న చేసి రిజిస్టర్ ఎంటర్ చేసి ఇవ్వాలని సూచించారు, ఈ కార్యక్రమంలో పిఎస్ నిఖిత, ఏఈఓ ఓబయ్య, రైతులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగులో పి4 సర్వే



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :మోడల్‌లో భాగంగా అత్యంత నిరుపేద లను గుర్తించుటకు రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రత్యేకంగా రూపొందిన పి4 సర్వే నీ ఈ నెల 20వ తేదీ నుంచి మార్చి 2వ తేదీ వరకు గ్రామ సచివాలయ సిబ్బంది చేత నిర్వహించబడును అని ఎండిఓ తెలియజేశారు.ఈ సర్వే నందు అత్యంత వెనక బడిన 20 % మందినీ గుర్తించి వారికి మెరుగైన సహాయం చేయుట కోసం జరుగుతున్న ఈ సర్వే సకాలం లో పూర్తి చేయుట కొరకు సచివాలయం సిబ్బందికి ప్రజలు సహకరించవలసినదిగా కోరడమైనది అని ఎంపిడిఓ తెలిపారు.

# నిజాలు వెలికి తీయండి :కలమల్ల ప్రజలు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని కలమల్ల గ్రామంలోని సిద్దేశ్వర స్వామి దేవాలయంపై రెండు వర్గాలు తారక రెడ్డి మరి కొంతమంది ప్రజలు.రామాంజనేయులు మరి కొంతమంది గ్రామస్తుల మధ్య గత కొంతకాలంగా కొనసాగుతున్న రగడ.తమ దేవస్థానం అత్యంత పురాతనమైనది గత కొంతకాలంగా అధికారులకు ఫిర్యాదులు ఇరువర్గలవారు. పురాతనం నుండి తమ రికార్డులను పరిశీలించి కరెక్ట్ గా ఉంటే చేయండి అంటూ ఆర్డీవోకు విన్నపము. వీటన్నింటికీ కారణం ఈవో జగన్నాథం అంటూ రెండు వర్గాల వాదన. జమ్మలమడుగు ఆర్డిఓ సాయి శ్రీ దేవాదాయ కమిషనర్ శేష ఫణి వారి సిబ్బందితో కలిసి రెండు దేవాలయాలను రికార్డులను పరిశీలించారు.రెండు దేవాలయాలను పరిశీలించామని తదుపరి రికార్డులను అన్నింటినీ పరిశీలించి పై అధికారులకు తెలియజేస్తామని ఆర్డీవో తెలిపారు.

# దేశ తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి




పీలేరు, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం లోఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178 వ వర్ధంతి సందర్భంగా కలికిరి పట్టణంలోని ధరణి హోటల్ ఆవరణలో ఆయన వర్ధంతి వేడుకలు పులి సత్య నారాయణ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరభారత దేశంలో 1857లో స్వాతంత్ర్య ఉద్యమం ఊపందుకుంటే, ఆంధ్ర ప్రాంతంలోని రాయలసీమలో 1847లోనే ఆంగ్ల నిరంకుశ పాలనను ఎదిరించి తృణప్రాయంగా ప్రాణాలర్పించిన వీరసింహం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు. రేనాడుగా పిలువబడే రాయలసీమ ప్రాంతంలోని సంస్థానాలను పరిపాలించేవారిని పాలెగాళ్ళు అనేవారు. నొస్సం సంస్థాన పాలెగానిగా జయరామిరెడ్డి ఉండేవాడు. ఆ జయరామిరెడ్డి అల్లుడే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు. అయితే ఆ తహసీల్దారు వచ్చిన ఆ అనుచరులతో ఆ నరసింహారెడ్డే ఒక బిచ్చగాడు, మీరు వాడికి బిచ్చగాళ్ళా? అంటూ నానా దుర్భాషలాడి అవహేళన చేసి అవమానించి, నరసింహారెడ్డి స్వయంగా వచ్చి చెయ్యి జాపితేనే భరణం ఇవ్వగలనని చెప్పి పంపాడు. భటుల ద్వారా విషయం తెలుసుకున్న నరసింహారెడ్డి ఆగ్రహోదగ్రుడై 1846 జులై 10న పెద్ద సంఖ్యలో బోయలను కలుపుకుని కోయిలకుంట్ల తహసీల్దారుపై దాడికి వెళ్ళెను. ఆ సేనను చూసిన వెంటనే పారిపోవుటకు సిద్ధపడిన తహసీల్దారుపై దాడి చేసి, అతని తల నరికి కచేరీని దగ్ధం చేసి అక్కడ నుంచి ఖజానాకు వెళ్ళి అడ్డొచ్చిన ఖజానా అధికారితో 'మూరు?నికి మృత్యువే మందు' అంటూ అతని తలను కూడా నరికి తనకు రావలసినభరణం తాలూకు డబ్బు తీసుకొని, ఆ రెండు తలలనూ అటవీప్రదేశంలోని శివాలయం వద్ద పాతిపెట్టెను. ఆ అధికారుల తలల కోసం పోలీసులు తీవ్రంగా గాలించి జాడ తెలిసికొని దానికి కారకుడైన నరసింహారెడ్డిని బంధించుటకై వాట్సన్, నాట్ అనే ఆంగ్ల ఉన్నతాధికారుల నాయకత్వంలో పోలీసు బలగం బయలుదేరింది. అంతేకాదు, నరసింహారెడ్డిని పట్టి ఇచ్చినవారికి రూ.1000 బహుమానమని కూడా ప్రకటన చేసారు. అయితే నరసింహారెడ్డి అనుచరులైన బోయలు, ఇతరులు కూడా కత్తులు ఝళిపిస్తూ ఈటెలు, బల్లెములు విసురుతూ ఒడిసెలు తిప్పుతూ పోలీసులపై తీవ్రస్థాయిలో తిరగబడ్డారు. కానీ ఆధునిక ఆయుధాలు, బలగాలు ఉన్న ఆంగ్ల పోలీసుల ముందు బోయ సేన నిలువలేక తీవ్రంగా నష్టపోయింది. నరసింహారెడ్డి నొస్సం కోటలోని గుహ ద్వారా నల్లమల అడవులకు చేరుకుని ఓ పురాతన దేవాలయమునకు చేరుకున్నాడు.విశ్వప్రయత్నం చేసిన మీదట ఆంగ్ల అధికారులు నరసింహారెడ్డికి ఆహారం పంపే వ్యక్తిని బెదిరించి నరసింహారెడ్డి ఆచూకీ తెలుసుకొని కొక్రేన్ అనే ఆంగ్ల అధికారి నాయకత్వంలో 1846 అక్టోబర్ 6వ తేదీన ఆ దేవాలయంపై దాడి చేసి, అడ్డువచ్చిన అనుచరగణాన్ని హతమార్చి నరసింహారెడ్డిని బంధించి కోయిలకుంట్లకు తీసుకునివచ్చి 1847 ఫిబ్రవరి 22న బహిరంగంగా ఉరితీసి ఆంగ్లేయులను ఎదిరించినవారికి ఇదే గతి అని హెచ్చరిస్తూ, అతని తలను కోయిలకుంట్ల కోటగుమ్మానికి వ్రేలాడదీసి 30 సంవత్సరాల పాటు అలానే ఉంచారు. 1806 నవంబర్ 24న జన్మించిన నరసింహారెడ్డి జీవించింది కేవలం 40 సంవత్సరాలే. ఇప్పటికీ రాయలసీమ ప్రాంతంలో గుబురుమీసాలు, మూడు నామాలతో ఖడ్గధారి, రాజసం ఉట్టిపడే ఆజానుబాహుడైన నరసింహారెడ్డి వీరగాధను రాయలసీమ ప్రాంత ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటూ జానపద కళారూపాలలో పాడుకుంటూంటారని అన్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు, త్వరలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలికిరి పట్టణంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రాంప్రసాద్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, వేంపల్లి అబ్దుల్ ఖాదర్, చెప్పండి అమర్నాథ్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి జయరామిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చక్రపాణి రాజారెడ్డి తాతిరెడ్డి రామిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి వెంకటనాథరెడ్డి ప్రతాపరెడ్డి మాన్యం రాజారెడ్డి హనీఫ్ జనార్దన్ రెడ్డి కంట్రోలర్ వెంకటరమణారెడ్డి పెద్దవంకపల్లి నారాయణరెడ్డి ప్రతాపరెడ్డి కంభం వారి పల్లి రాజారెడ్డి ధరణి హోటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కీ నివాళులర్పించిన భూమిరెడ్డి ఉమాదేవి



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి సందర్భంగా శనివారం భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి శ్రీమతి భూమిరెడ్డి ఉమాదేవి తన నివాసంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటాన్ని ఆరంభించిన తొలి పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అని తెలిపి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్రను వివరించి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# నీటి కొరత రాకుండా చూడండి

**సీఈఓ ఓబులమ్మ**



కమలాపురం మేజర్ న్యూస్ ప్రజలకు నీటి కష్టాలు రాకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని జడ్పీ సీఈవో ఓబులమ్మ తెలిపారు శనివారం మండల పరిధిలోని పాపాఘ్ని నది సమీపంలో ఉన్న త్రాగునీటి సరఫరా పంపు సెడ్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్నది వేసవికాలం అని నీటి కష్టాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు ప్రస్తుతము కమలాపురం లోని సి పి డబ్ల్యూ ఎస్, స్కీమ్స్ వర్కింగ్ ఎలా ఉంది వాటర్ ఏ విధంగా ఏ టైం కు వాటర్ రిలీజ్ చేస్తున్నారు ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయమై తెలుసుకునేందుకు వచ్చానన్నారు వాటర్ తాగేందుకు అనుకూలంగా వస్తున్నాయా కాంట్రాక్ట్ ని అడిగి తెలుసుకుందామన్నారు అదేవిధంగా త్రాగునీరు టెస్టింగ్ చేస్తున్నారా లేదా అని చూడడానికి వచ్చానున్నారు . ఓ%ఢ% ఎం సి పి డబ్ల్యూ ఎస్, స్కీం కమలాపురం పరిధిలో ఉన్న ఉన్న కుటుంబాలకు నీటి కొరత లేకుండా చూడాలని నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అందుకు అవసరమైన ప్రాముఖ్యత సిద్ధం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, ఎంపీడీవో, జ్యోతి, మునిసిపల్ కమిషనర్ ,జగన్నాథం, కాంట్రాక్టర్ పి .ఎల్లారెడ్డి , పంప్ ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన మాఘ మాసం నరసింహా స్వామి పూజా కార్యక్రమాలు



బద్వేల్ మేజర్ న్యూస్ .కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘమాసం ఆరంభంతో నాల్గవ చివరి శనివారం సందర్భంగా స్వామి వారికి పలు రకాల ప్రత్యేక పూజ కార్యక్రమం ప్రత్యేక పుష్పాలతో అష్టోత్తర నామావళి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ శనివారం స్వామివారికి కాశీ విశ్వేశ్వరుని జలం, కుంభమేళా త్రివేణి సంగం (గంగ,యమునా, సరస్వతి) జలం తో అలాగే పలు రకాల నదుల జలంతో మూల విరాట్ కి సంప్రోక్షణ కార్యక్రమం ఉంటుందని స్వామి వారికి కేవలం సముద్ర,నదుల జలాల తోనే అభిషేక కార్యక్రమం ఉంటుందని ఆ జలాలను ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని,అభిషేకము ఉదయం 5:30 గంటలకు ప్రారంభమవుతుందని అభిషేకంలో పాల్గొనదలచిన భక్తులు సాంప్ర దాయ వస్త్రాలతో స్వామివారి అభిషేకంలో పాల్గొనాలి ఈ అభిషేక కార్యక్రమంలో పాల్గొనటం వలన పూర్వజన్మ పాప కర్మలు,పితృ శాప విమోచన,గండ దోషాలు పలు రకాల దీర్ఘకాలిక వ్యాధులు తొలగి పోతాయని అందులోను లక్ష్మీనరసింహస్వామి శక్తి వంతులు, ఉగ్రరూపం దాల్చి తదుపరి శాంతి మూర్తిగా అవతరించిన స్వామి వారు కనుక అభిషేకంలో పాల్గొన్న,చూసిన ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి అలాగే స్వామివారికి ఉపయోగించిన జలమును అందరికీ అందిస్తారని ప్రతి ఒక్కరు ఈ జలమును తీసుకొని వెళ్ళటం వలన కుంభమేళకు వెళ్ళని వాళ్ళు,ఈ జలములు తీసుకుని వెళ్లి గృహంలో, పాడిపంటలకు వాడటం వల్ల కుంభమేళాకు వెళ్లి వచ్చిన అంత ప్రయోజనము ఫలితం ఉంటుందని పలువురు వేద పండితులు తెలిపారు అని తెలియజేశారు,తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# ఈనెల 27న తిరుపతిలో రాయలసీమ పులికేకకు తరలిరావాలి : డాక్టర్ కుంచం

కడప, మేజర్ న్యూస్ : ఈనెల 27 తేదీ న తిరుపతి నగరం చైతన్య పురం, ఆటోనగర్ దగ్గర ఆర్ సి ఆర్ హై స్కూల్ గ్రౌండ్ ఆవరణలో జరిగే రాయలసీమ పొలికేక కు భారీగా తరలి రావాలని డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన జమ్మలమడుగు పట్టణంలో తన బంధువుల నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తరతరాల రాయలసీమకు జరిగే అన్యాయాలను చాటి చెప్పేందుకు రాయలసీమ పులికేక కు భారీగా తరలి రావాలని ఆయన కోరారు. ప్రస్తుతం పాలకుల రాజధానిని విజయవాడనే ఖరారు చేస్తుంటే నోరు మెదపని రాయలసీమ నాయకులను చీమకు వెన్నుపోటు పొడిచినరని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న సోనియా గాంధీ యూపీఎస్ చైర్పర్సన్ సమగ్రహాల నుండి మంత్రుల ఆనాడు నోరు మెదపకపోవడం వల్లే రాష్ట్రం రెండు ముక్కలు అయింది ఆనాడే మూడు ముక్కలు చేసి ఉంటే బాగుండేది ప్రస్తుతం పరిస్థితుల్లో సీమ నాయకులు ఫలం ఇవ్వకపోతే ప్రత్యేక రాష్ట్రమే శరణ్యం అన్నారు. సీమ ద్రోహులకు ప్రజలు సమాధులు కట్టే కాలం రాకముందే కళ్ళు తెరవండన్నారు. అందుకు గాను 27న జరిగే రాయలసీమ పులికేక కు రాయలసీమలో ఉండే నాయకులు ప్రజా సంఘ నాయకులు పార్టీలకు అతీతంగా కదలి వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు.

# ఘనంగా వరల్డ్ స్కౌట్,థింకింగ్ దినోత్సవం



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో ఘనంగా థింకింగ్ మరియు వరల్డ్ స్కౌట్ దినోత్సవ ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా మండలవిద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి హాజరయ్యారు ముందుగా జ్యోతి ప్రజ్వలనతో సభను ప్రారంభించి విద్యార్థులు ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థను అందించిన బర్డెన్ పాగల్ గారు ఎంతో అభినందనీయులని ఆయన సేవలను కొనియాడారు ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ విద్యార్థులలో క్రమశిక్షణను,దేశభక్తిని అలాగే ఎదుటివారికి సహాయం చేయాలనే తత్వాన్ని నేర్పిస్తుందని విద్యార్థులందరూ స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరి తమ భవిష్యత్తును ఉజ్వలంగా మలుచుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు కడప జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ అసిస్టెంట్ సెక్రటరీ ఖాదర్ భాషా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఈరోజు బ్యాడెన్ పాగల్ పుట్టినరోజు సందర్భంగా థింకింగ్ డే అలాగే వరల్డ్ స్కౌట్ డే ని జరుపుకుంటారని తెలియజేశారు విద్యార్థులందరూ క్రమశిక్షణతో దేశభక్తితో దేశ ఉన్నతిలో తమ వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గైడ్ కెప్టెన్ కె ఎల్ టి ప్రసన్న పాఠశాల ఉపాధ్యాయులు నారాయణస్వామి పుల్లయ్య గాయత్రి విద్యార్థులు స్కౌట్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగం శివాలయంలో ప్రత్యేక పూజలు

### మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి



**రామాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని కసిరెడ్డి గారి పల్లి గ్రామం, పాత మేదరపల్లెలో నూతనంగా ప్రతిష్ట చేసిన బ్రహ్మసూత్ర మరకత లింగం శివాలయంలో నియోజక వర్గ టీడీపీ నాయకులు మంత్రి సోదరుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు, శనివారంరామాపురం పర్యటనలో భాగంగా గ్రామస్థుల ఆహ్వా నము మేరకు వారు ఎంతో విశిష్టత కలిగిన శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగం శివాలయంను సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతనమైన శివాలయంను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు టీడీపీ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు వారిని సన్మానించారు. అనంతరం ఆయన పాత మేదరపల్లిలో వివాహ వేడుకల్లో బుక్కపట్నం శ్రీకాంత్ హిందూ వివాహ వేడుకల్లో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారు తిమ్మారెడ్డి. చెన్న కృష్ణారెడ్డి. రెడ్డి కుమార్. కొరివి వెంకటయ్య. కొరివి ధనుంజయ. రేఖం ఆంజనేయులు. బ్రదర్స్. నాగరాజు. చిట్టి రామసుబ్బయ్య. పార్టీ నాయకులు. కార్యకర్తలు. పాల్గొన్నారు.

# ఏపీ ఆదర్శ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** ఏపీ ఆదర్శ పాఠశాల కె.వి పల్లిలో ఆరో తరగతిలో చేరేందుకు ప్రవేశాలకు ఈనెల 25 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రెడ్డి ప్రదీప్ తెలిపారు. ఓసి బీసీలు 150 రూపాయలు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 75 రూపాయలు దరఖాస్తు రుసుము ఆన్లైన్లో చెల్లించాల్సి ఉంటుందని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఐదో తరగతి స్థాయిలో తెలుగు ఆంగ్ల మాధ్యమాల్లో నిర్వహించనున్నారని తెలిపారు. ఏప్రిల్ 27న మెరిట్ జాబితా విడుదలవుతుందని ధ్రువపత్రాల పరిశీలన 30న నిర్వహిస్తామని తెలిపారు. మరింత సమాచారానికి పాఠశాల ను సందర్శించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.




# నేడు వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

### – వాసవి క్లబ్ అధ్యక్షుడు పొనగంటి అమరనాథ్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరు నగరం వైట్ ఫీల్డ్ నందు గల మణిపాల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నేడు అనగా (ఆదివారం) పట్టణంలోని సొసైటీ కాలనీ,రామాలయం పక్కన గల పీపల్ ట్రీ హైస్కూల్ నందు ఉచిత వైద్యశిబిరం నిర్వహి స్తున్నట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు పొనగంటి అమరనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరానికి మణిపాల్ఆసుపత్రిలోనిఎముకలుకీళ్ల మార్పిడి నిపుణులు డాక్టర్ శివారెడ్డి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ హర్నహల్లి,గ్యాస్ట్రో ఎంటరాలజీ, జీర్ణాశయాంతర వైద్య నిపుణులు డాక్టర్ బాలాజీ లక్ష్మీ నారాయణ శెట్టి తదితరులుహాజరైవైద్యపరీక్షలునిర్వహిస్తారన్నారు .ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలనికోరారు. అదేవిధంగావాసవి,వనిత క్లబ్ ప్రతినిధులు,సభ్యులుహాజరైఈ వైద్యశిబిరాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ప్రజలకు అందుబాటులో పశుసంవర్ధక శాఖ సచివాలయాధికారి

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం గత ఐదు సంవత్సరాలుగా రాజు గుంట సచివాలయం మండలంలో సమస్యలకు కేంద్ర బిందువుగా ఉండేది సచివాలయ సిబ్బంది అందుబాటులో లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉండేవారు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి సచివాలయం ప్రజలకు అందుబాటులో ఉండడంలో మండలంలోని ముందంజలో ఉందని చెప్పవచ్చు అందుకు ప్రత్యేకంగా అక్కడ పనిచేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధుల కృషి ఎంతైనా ఉంది సచివాలయ అధికారిగా రమణయ్య ముందుచూపు అక్కడ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సచివాలయం వరకు వెళితే చాలు అనే విధంగా ఏర్పడింది అంటే సచివాలయ సిబ్బంది పనిచేసే తీరు ఏ పాటీతో అర్థం చేసుకోవచ్చు అక్కడ సిబ్బంది పోటీపడి ప్రజలకు సేవలు అందించడంలో ముందంజలో ఉన్నారు వెల్ఫేర్ అసిస్టెంట్‌గా



బాధ్యతలు నిర్వహిస్తూ మొన్న మని కృష్ణఅదనంగా డిజిటల్ అసిస్టెంట్ బాధ్యతలు కూడా నిర్వహిస్తూ చక్కటి పనితీరును కనబరుస్తూ ప్రజల నుంచి ప్రశంసలకు పాత్రుడవుతున్నాడు అలాగే వ్యవసాయ అధికారి శ్రీరామ్ నాయక్ ప్రజలకు ప్రభుత్వం నుండి ఎలాంటి అవకాశాలు వచ్చే అవకాశం ఉన్న తనే ప్రత్యక్షంగా ప్రజల దగ్గరికి వెళ్లి వారికి వ్యవసాయ సంబంధమైన సలహాలే కాకుండా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను కూడా పూర్తి చేయిస్తున్నాడు ఇంకా వెటర్నరీ అసిస్టెంట్ గా పని చేస్తున్న టీ బాల ఓబయ్య పనితీరుపై సర్వత్ర ప్రశంసల వ్యక్తం అవుతున్నాయి తను ప్రజల నుండి ఫోన్ కాల్ రావడం ఆలస్యం వారికి అందుబాటులోకి వస్తు ఫోన్ ద్వారా సలహాలు సూచనలు ఇస్తూనే అవసరమనిపిస్తే అక్కడ వెళ్లి ఆ సంబంధిత గేదెలకు మేకలకు గొర్రెలకు మందులు ఇస్తూ ఇంజక్షన్లు ఇస్తూ వారి పాలిట ఆపద్బాంధవుడిగా కీర్తించబడుతున్నాడు నిజంగా ఆరోగ్య సంబంధిత విషయాలలో సచివాలయ సిబ్బంది కూడా ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు ప్రతిరోజు సిబ్బంది కచ్చితంగా సచివాలయాన్ని రావాలి వారు ఎక్కడికి వెళుతున్నారో మూమెంట్ రిజిస్టర్ కూడా రాయాలి ఇవన్నీ సక్రమంగా నిర్వర్తిస్తూ నేడు సచివాలయం మండలంలోని ఆదర్శంగా మిగతా పంచాయతీలకు నిలుస్తుంది అనడంలో సందేహం లేదు

# ఉదయపూర్‌లో సీనియర్ సిటిజన్స్ జాతీయ మహాసభ

### – హాజరైన ఎన్.మునిగోపాల కృష్ణ,ధనలక్ష్మి దంపతులు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** రాజస్తాన్ రాష్ట్రం,ఉదయపూర్‌లో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వయోవృద్ధుల జాతీయ సమావేశం జాతీయ అధ్యక్షులు వి.కె.బదాని అధ్యక్షతన ఈ నెల 21నుండి 23వ తేది వరకు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి రాజస్థాన్ గవర్నర్ హరిబావు బాగుడే,ఉదయపూర్ వైస్ ఛాన్స్ లర్ యస్.యస్. సారంజ్ దేవుత్,జాతీయ సెక్రటరీ జెనరల్ శ్రీహరి షిదాయల ఆధ్వర్యంలో జాతీయ సమావేశం కొనసాగింది. ఈ జాతీ య సమావేశాలకు ఆంధ్రప్రదేశ్ నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.మునిగోపాలకృష్ణ ఆయన సతీమణి ధనలక్ష్మి అన్నమయ్య జిల్లా తరపున హజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్.మునిగోపాలకృష్ణ జాతీయ అధ్యక్షులు బదానిని,రైల్వే రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్



ను కలసి దేశంలో సీనియర్ సిటీజన్లకు రైల్వేలో వున్న రాయితిని కోవిడ్ కారణంగా తాత్కాలికంగా రైల్వే మంత్రిత్వ శాఖ రద్దు చేశారని తిరిగి సీనియర్ సిటీజన్లకు రైల్వేలో రాయితిని పునరుద్దరించాలని కోరుతూవారికివినతిపత్రాలు సమర్పించారు. ఇటీవల కాలంలోసీనియర్ సిటిజన్లపై జరుగుతున్న దాడులు,వయోవృద్ధులను దూషించడం,ఆస్తి కోసం పిల్లలుతల్లిదండ్రులనుహింసించడం,హత్య చేయడం వంటిసంఘటనలుజరుగుతున్నాయనిజాతీయ సమావేశందృష్టికితీసుకువచ్చారు. 2007చట్టాన్ని సక్రమంగాఅమలుజరిగేలాప్రభుత్వందృష్టికి తీసుకెళ్లి సీనియర్‌సిటిజన్స్‌ను అండగా నిలవాలనికోరారు. ఈ సమావేశంలోఆంధ్రప్రదేశ్ అధ్యక్షులునారామణ మూర్తి,సెక్రటరీజనరల్ రామచంద్రరావులు పాల్గొన్నారు.

# నరసింహస్వామి పాదాలు అభివృద్ధి జరగాలి

### వందల సంవత్సరాల నాటి భావి ,సత్రం నేటికీ సాక్షాత్కరిస్తున్న దృశ్యం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం భాకరాపురం రెవెన్యూ గ్రామంలో తిమ్మాయిపాలెం క్రాస్ రోడ్డు వద్ద వెలసిన నరసింహా స్వామి పాదాలు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి కొన్ని సంవత్సరాలకు పూర్వం కదిరి నుండి బయలుదేరిన నరసింహా స్వామి ఇక్కడ పాదం మోపాడని తర్వాత పెంచలకోన పవిత్రమైన పుణ్యక్షేత్రంలో ఆయన వెలశాడని ఇక్కడ ఉన్న గ్రామ ప్రజల నమ్మకం అందుకే ఇక్కడ ప్రదేశాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అతి పవిత్రంగా భావిస్తూ ఉంటారు తమకు సంబంధించిన బర్రెలు గేదెలు ప్రాంతంలో కనపడకుండా ఉంటే స్వామిని ఆరాధించి ఆయనకు నమస్కరించి వారు అక్కడి నుంచి బయలుదేరితే ఖచ్చితంగా అవి కనపడేవని అలాగే ఆ చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులు పరీక్షలు రాసే సమయాన ఆ పాదాల చెంత పెన్నులు పేపరు అట్ట పెట్టి పరీక్షలు బాగా రాయాలని కోరుకునే వారిని కచ్చితంగా పరీక్షల్లో పాసయ్యే వారిని నమ్మకము ఆ ప్రాంత వాసులకు ఎలాంటి చిన్న సమస్య వచ్చినా ఆ పాదాల దగ్గరికి వెళ్లి నమస్కరించుకుని తమ సమస్యలు చెప్పుకునే వారని ఇంతటి చరిత్ర ఉండేదని ప్రజలు చర్చించుకుంటూ ఉంటారు. కడప జిల్లా నుండి పెంచల నరసింహ స్వామిని దర్శించుకునే దానికి కాలినడకన బయలుదేరిన భక్తులకు ఆనాడు ఆ పాదాల దగ్గరే ఒక బావి త్రవినారని అలాగే అక్కడ సేద తీరేదానికి సత్రం కూడా కొన్ని వందల సంవత్సరాలకు పూర్వం నిర్మించారాని అవి నీటికి కూడా సాక్షాత్కరిస్తూ ఉన్నాయి వివరాలలోకి వెళితే ఆ పాదాలను సంరక్షిస్తూ వాటి అభివృద్ధికి అహర్నిశలా కృషి చేస్తూ ఎలాగైనా స్వామి పాదాలకు దేవాలయ నిర్మించాలని కంకణం కట్టుకున్న కుటుంబం రాసోరుపల్లి రోశయ్య కుటుంబం రాసూరుపల్లి రోశయ్య ఆ పాదాలు దగ్గర్లోని గుట్టపై ఉంటే వాటికి చిన్న రేకుల షెడ్డు చేసి సంరక్షించాడు తన కుమారుడు వెంకటసుబ్బయ్య గుడిని నిర్మించాలని అనేకమంది దాతలను ఆశ్రయించి గుడి నిర్మాణానికి పూనుకోవడం జరిగింది అలాగే ప్రతి సంవత్సరము విజయ నరసింహ స్వామి తిరుణాల మహోత్సవం జరిగేటప్పుడు భారీ స్థాయిలో ఇక్కడ అన్నదాన కార్యక్రమం కూడా గత ఐదు సంవత్సరాల నుండి జరిపిస్తున్నారు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి అన్నదానం చేస్తే దానికి ఆయన సహకరించడం





జరుగుతుంది గత సంవత్సరం వెంకటరాజు పల్లి కి చెందిన గంగాధర్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కొంతమంది దాతల సహకారంతోనూ సొంత నిధులతోనూ దేవాలయ నిర్మాణం 60 శాతం పూర్తయినప్పటికీ మిగతా కార్యక్రమాలు చేయాలంటే ఖచ్చితంగా దాతలు సహకారం అవసరము మనసున్న దైవభక్తి కలిగిన భక్తులకు మన ప్రాంతంలో కొదవలేదు అలాంటివారు దేవాలయ నిర్మాణమునకు సహకరించాలని దేవాలయ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి చేస్తున్నాడు చరిత్ర ఆనవాళ్లు కనుమరుగు కాకూడదని ఆ బావిని సత్రమును కాపాడుతూ వస్తున్నాడు ఏది ఏమైనప్పటికీ దేవాలయ నిర్మాణమునకు ప్రతి ఒక్కరూ సహకరించాలి చరిత్ర కనుమరుగు కాకూడదు చిట్వేలి మండలంలో ప్రాచీన దేవాలయాలలో ప్రజలకు విశ్వాసం కలిగిన నరసింహస్వామిపాదాలఅభివృద్ధిజరగాలని ఆశిద్దాం

# ప్రథమ స్వాతంత్ర సంగ్రామ యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి : డివైఎఫ్ఐ




జమ్మలమడుగు మేజర్‌న్యూస్: బ్రిటిష్ వారిని మొదటగా ఎదిరించి ప్రథమ స్వాతంత్ర సంగ్రామ యోధుడుగా చరిత్రకెక్కిన వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ.నరసింహారెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జమ్మలమడుగులో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారిని ఎదిరించిన భారత ప్రథమ స్వాతంత్ర సంగ్రామ యోధుడని కొనియాడారు.ఆయన ధీరత్వం,పోరాటం యువతకు ఆదర్శం అన్నారు.నాటి బ్రిటిష్ వారు సిస్తు వసూలు,పన్ను వసూలు వలన భారతీయులు ముఖ్యంగా అవస్థలు పడుతుంటే వారి అరాచకాలను ఎదిరించిన రాయలసీమ ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అన్నారు.అంతటి స్వాతంత్ర్య సమరయోధుడు కి జయంతి ని,వర్ధంతిని ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా చేయకపోవడం విడ్డూరం అన్నారు. ఆయన జీవిత చరిత్రను ప్రభుత్వం పాఠ్యాంశంగా చేర్చాలి అన్నారు.ఆయన పోరాట స్ఫూర్తితో కడప ఉక్కు కోసం పోరాటం చేద్దామని అన్నారు. కరువు కాటకాలతో ఉన్నటువంటి రాయలసీమని ఆదుకోవడానికి నాడు ఉయ్యాల నరసింహారెడ్డి ఎంతో తపన పడేవాడని కృషి చేసేవాడని అటువంటి కరువు ప్రాంత పీడితమైనటువంటి రాయలసీమ ఉద్యోగ ఉపాధి పరిశ్రమలు రావాలంటే ఉక్కు పరిశ్రమ ఎంతో అవసరమని కావున ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం భవిష్యత్తులో పోరాటాలకు యువత సిద్ధమవ్వాలని కడప ఉక్కుని సాధించు కుందామని ఇది కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అన్నారు. కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు పట్టణ కమిటీ సభ్యులు రాఘవేంద్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యము : ఎన్ఎఫ్ఏ శీనాథ్ రెడ్డి




చక్రాయపేట మేజర్‌న్యూస్: సురభి ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు నాచురల్ ఫార్మింగ్ అధ్యక్షుడు శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ శివప్రసాద్ సమన్వయంతో ప్రకృతి సహజంగా పండించిన ఉత్పత్తులను అమ్మకపు ప్రదర్శనకు ఉంచారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలకు విశేష స్పందన లభించింది. కొనుగోలుదారులు మాట్లాడుతు ప్రకృతి సహజసిద్ధంగా పండించిన ఉత్పత్తులకై వేచి చూస్తున్నామన్నారు పోయినా వారం ఈ ఉత్పత్తులతో వండిన వంట రుచులను మా కుటుం సభ్యులు అందించారని వ్యక్తం చేశారు, డాక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ మీ యొక్క ఉత్పత్తులలో నాణ్యత వంటలో కనబరిచిందన్నారు.ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, యం.టి. సురేష్, యూనిట్ ఇన్చార్జి జయ చంద్ర,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రసాద్,యోగంజల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ ను పరామర్శించిన టీడిపి ఇంచార్జీ తాళ్ళపల్లె మహేశ్వర్ రెడ్డి



చక్రాయపేట మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కుప్పం గ్రామపంచాయతీ చిన్నమురయ్య గారిపల్లిలో టిడిపి నాయకులు మరియు డీలర్ రామచంద్రారెడ్డికి ప్రమాదవశాత్తు కాలు విరిగింది. విషయం తెలుసుకున్న మండల ఇన్చార్జ్ తాళ్లపల్లి మహేశ్వర్ రెడ్డి ఆయనను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు ఎద్దుల చంద్ర, యోగేశ్వర్ రెడ్డి, గణేష్ ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల సహకారంతో ఎస్ఎస్సి విద్యార్థులకు స్నాక్స్



జమ్మలమడుగు (మైలవరం)మేజర్ న్యూస్:మైలవరం మండలం వేపరాల గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల నుండి 73 మంది విద్యార్థులు మార్చి,2025 ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్నట్లు, వీరికి ప్రతిరోజు సాయంకాలం స్టడీ అవర్స్ నందు స్నాక్స్ అందజేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు జి. బాలయ్య తెలియజేశారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తీర్ణత పెంచే ఉద్దేశంతో ఎస్సీఈఆర్టీ, ఆంధ్ర ప్రదేశ్ వారు 100 రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించారు. ఇందులో భాగంగా డిసెంబర్ ఒకటో తేదీ నుండి ఉదయం 8 గంటల మొదలు సాయంత్రం 5 గంటల వరకు ప్రణాళికను అమలు చేస్తున్నారు. విద్యార్థులకు సాయంకాలం స్నాక్స్ అందజేయడం ద్వారా కొంత అలసటను తగ్గించి స్టడీలో చదువుపై ఏకాగ్రతను పెంచే ఉద్దేశంతో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు జి. నరసింహులు, తెలుగు ఉపాధ్యాయుడు ఓ. నాగేంద్ర కుమార్ లు చొరవ తీసుకొని పూర్వ విద్యార్థుల సంఘంతో సంప్రదించి వారి సహకారంతో ప్రతిరోజు సాయంత్రం 4 గంటలకు స్నాక్స్ అందజేస్తున్నారు. విద్యార్థులకు స్నాక్స్ అందించుటకు 27,000 రూపాయలు ఇచ్చి సహకరిస్తున్న పూర్వ విద్యార్థులకు ఉపాధ్యాయుడు జి.నరసింహులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సౌకర్యం కల్పించుటకై చొరవ తీసుకొని క్రమం తప్పకుండ అమలుచేస్తున్న జీవశాస్త్ర ఉపాధ్యాయుడు జి.నరసింహులు ను ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది అభినందించారు.

# ఎస్ఎఫ్ఐ - యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25న కడప జిల్లా వ్యాప్తంగా జరిగే ప్రజ్ఞా వికాస్ పరీక్షలను జయప్రదం చేయండి



జమ్మలమడుగు (ప్రొద్దుటూరు) మేజర్‌న్యూస్: పట్టణం లోని ప్రభుత్వ ప్రవేట్ స్కూళ్లలో జరగబోయే ప్రజ్ఞా వికాస్ పరీక్షను విజయవంతం చేయాలని, ఎస్ఎఫ్ఐ. ప్రజ్ఞ వికాస్ కరపత్రం ఎంఈఓ సావిత్రమ్మ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ప్రముఖ విద్యావేత్త కేఎస్ లక్ష్మణరావు ప్రస్తుత ఎమ్మెల్సి గారి పర్యవేక్షణ లో ఈ ప్రజ్ఞా వికాస్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు,రాహుల్, డివైఫ్ఐ పట్టణ కార్యదర్శి విశ్వనాథ్‌లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులలో పరీక్ష భయాన్ని పోగొట్టడం కోసం పదవ తరగతి మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే ఈ సంవత్సరం ఫిబ్రవరి 25 వ తారీఖున కూడా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అలాగే కడప జిల్లాలో మోడల్ ఎగ్జామ్స్ కూడా నిర్వహించడం జరుగుతుంది. 10వ క్లాస్ పబ్లిక్ ఎగ్జామ్ వలన విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి ఉన్నత మార్కులు సాధించాలని, అటువంటి విద్యార్థులలో అవగాహన కల్పించడం కోసం పబ్లిక్ పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టడం కోసం ఈ పరీక్షలను ఎస్ఎఫ్ఐ. యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు 10వ తరగతి సిలబస్ ఆధారితంగానే ప్రశ్నాపత్రం ఉంటుందని, కాబట్టి విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు ఈ ప్రశ్న పత్రాలను అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చే రూపొందించబడింది, విద్యార్థులకు కచ్చితంగా ఉపయోగపడే విధంగా ఈ పరీక్షలు ఉండబోతోంది అన్నీ తెలిపారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.ఈ ప్రజ్ఞా వికాస్ మోడల్ పరీక్షలలో పాల్గొనేవారు మీ యొక్క స్కూల్ వివరాలు మీ సంబంధిత వివరాలు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్ :- 8297762173, డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు కార్యదర్శి విశ్వనాథ్ :- 80080 87023 సమాచారం కోసం మరియు పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు జయంత్, పట్టణ అధ్యక్షులు మేరి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర,స్వచ్ఛభారత్ దిశగా జేఎన్టీయూ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు




పులివెందుల, మేజర్‌న్యూస్ : స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర, స్వచ్ఛభారత్ దిశగా పులివెందుల జేఎన్టీయూ ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్,స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జేఎన్టీయూ పులివెందుల విద్యార్థులు తుమ్మలపల్లె సమీపంలోని గంగమ్మ చింతల దగ్గర రాబోవు గంగమ్మ జాతరను దృష్టిలో ఉంచుకొని గుడి ఆవరణను మొత్తం శుభ్రపరచి,ఉన్న మొక్కలకు పాదులు తీసి, కొన్ని కొత్త మొక్కలను నాటి పాదులు తీసి నీళ్లు పోశారు. పర్యావరణ స్వచ్ఛత మొక్కల సంరక్షణ భావి మానవజాతి మనుగడకు ప్రముఖ పాత్ర వహిస్తాయని ప్రిన్సిపల్ ఆచార్య డి.విష్ణువర్ధన్ పేర్కొన్నారు. ప్రకృతి సంరక్షణ జీవజాతుల మనుగడ ప్లాస్టిక్ రహిత స్వచ్ఛతతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతను పుడమితల్లి స్వచ్ఛత కోసం నిర్వర్తించాలని వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్.ఎస్.ఎస్.కార్యక్రమ అధికారిని ఆచార్య శేష మహేశ్వరమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో 60 మందికి పైగా విద్యార్థులు, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, డాక్టర్ హుస్సేన్ భాష ,శివకుమార్, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, కిషోర్, ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం





పులివెందులరూరల్ మేజర్‌న్యూస్: పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమం" శనివారం అనగా ఫిబ్రవరి 22న జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం తరపున పులివెందుల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. హాజివల్లి విచ్చేసారు. ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ అధ్యక్షతన జరిగింది.పులివెందుల ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. హాజి వలి మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమ ముఖ్య ఉద్దేశం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, గాయాలను తగ్గించడం అని తెలిపి రోడ్డు ప్రమాదాలు నివారణ కొరకు తగు సూచనలు కార్యక్రమంలో సవివరంగా వివరించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా "రోడ్డు భద్రత ప్రతిజ్ఞ" స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత కార్యక్రమంలో చదివి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్. నివేదిత, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్. జయమ్మ, డాక్టర్ రాజేష్, ఎన్.వి. సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి కార్యక్రమం



పులివెందు, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి కార్యక్రమం" శనివారం అనగా ఫిబ్రవరి 22న జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి గారి చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటాన్ని ఆరంభించిన తొలి పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అని తెలిపి, ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి జీవిత చరిత్రను వివరించి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శ నీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉయ్యాలవాడ జీవిత చరిత్ర గురించి స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత, విద్యార్థులు కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్. నివేదిత, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ జయమ్మ, డాక్టర్ రాజేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణతే ధ్యేయంగా విద్యార్థులకు మోటివేషనల్ క్లాసెస్




పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణతే ధ్యేయంగా నేడు సింహాద్రిపురం మండలంలోని పాఠశాలలో స్థానిక జేఎన్టీయూ హెల్పింగ్ హాండ్స్ విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాలు అద్భుతంగా జరిగాయి రాబోయే 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత ధ్యేయంగా విద్యార్థులకు మోటివేషనల్ క్లాసెస్ మరియు మెమరీ టెక్నిక్స్ పై అవగాహన కల్పించారు. పరీక్షల్లో మంచి మార్కులు రావడానికి ఎలా చదవాలి ప్లానింగ్ ప్రజెంటేషన్ స్కిల్స్ గురించి వివరించారు. పరీక్ష అంటే భయం పోగొట్టడానికి విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. సింహాద్రిపురం ఏం.ఈ.వో. శ్రీ శారద కార్యక్రమంలో పాల్గొని టీం ని అభినందించారు. జేఎన్టీయూలోని హెల్పింగ్ హాండ్స్ టీమ్ కి ఈ విధంగా కార్యక్రమాలు చేసే విధంగా ప్రోత్సహిస్తున్న ఇంచార్జ్ డాక్టర్ ఎం.సాంబయ్య ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్, జేఎన్టీయూ యాజమాన్యం అభినందించారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో మాఘమాసం శనివారం విశేష పూజలు ప్రత్యేక అలంకారాలు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం ఆంజనేయ స్వామి సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ట గాంచిన పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ఎంతో నమ్మకముతో భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని అంతేకాకుండా మాఘమాసంలో మహిళలు ఉదయాన్నే మాఘ స్నానం ఆచరించి విశేష పూజలు ప్రత్యేక నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడం జరుగుతుందని తెలియజేశారు అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గంలో ఎస్సీల అభివృద్ధి శూన్యం

### సంఘమిత్ర చైర్మన్ సొద్దల పెంచలయ్య ఆవేదన..!




గోపవరం, మేజర్‌న్యూస్ : బద్వేల్ ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం గారి ఏర్పడి దాదాపు 20 సం,, అవుతున్నా దళితుల అబివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పేదరికం. దారిద్ర్యం. అంటరానితనం తిష్టి వేసుకొని తాండవిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బద్వేల్ మండలం, సి. కొత్తపల్లి సి.ఆర్. నగర్ లో 2.వ రోజు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను సంఘమిత్ర సంస్థ చైర్మన్ సొద్దల పెంచలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు విశాలంగా ఉన్నందున కబ్జాదారులు యదేచగా కబ్జాచేస్తూ వందల ఎకరాల భూములు ఆక్రమించారని ఆయన ఆరోపించారు. బద్వేల్ నియోజకవర్గంలో బద్వేల్ పట్టణం అభివృద్ధి అయిందంటే దానికి కారణం కమ్యూనిస్టు పార్టీ లేనని ఇల్లు లేని నిరుపేదలకు ఎవరు చేయలేని పని కమ్యూనిస్టులు అనేక కాలనీలు నిర్మాణం చేసి బద్వేల్ పట్టణం విస్తరించడానికి కారకులైనారని కొనియాడారు. వారి పోరాటాలన్నీ పేదల కోసమే అని అందులో భాగంగానే ఈ సీ. కొత్తపల్లి గ్రామ పొలంలో వారు భూ పోరాటం చేశారని కానీ ఇది ఓర్చుకోలేని కొంతమంది వీటిని కూల్చాలని కుట్ర చేస్తున్నారని అదే జరిగితే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. పోరాటంలో పేదలు. దళితులు. గిరిజనులు. ఎక్కువ సంఖ్యలో ఉన్నారు కాబట్టే అధికారులు స్పందించడం లేదని ఇది అంటరానితనం కాదా అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే ఇక్కడ పునరావాసం ఏర్పాటు చేసుకోని ఉన్న పేద ప్రజలకు ఇట్టి పట్టాలు. కరెంటు. నీళ్లు. మౌలిక సదుపాయాలు కల్పించాలని లేనిపక్షంలో సంఘమిత్ర ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలు.ప్రజా సంఘాలు. దళిత సంఘాలు తో పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. దీక్షలు లో కూర్చున్నవారు కె. బాలస్వామి. ఎస్. కొండయ్య. జె .విజయ్ జి. రామలక్ష్మమ్మ జి. కమలమ్మ బి.రాజేష్. ఎస్ .మరియమ్మ జి.రాజక్క జి .కుమారి జి. ఆదిలక్ష్మి కె.పీరమ్మ ఎస్. వెంకట లక్ష్మమ్మ. ఎన్. అంకయ్య సి. పుల్లమ్మ బి.నారాయణ కె. వెంకటసుబ్బయ్య. ఎ. పెద్ద సుబ్బరాయుడ కె. విజయమ్మ బి. సింహాద్రి.యం. కొండయ్య. ఈ కార్యక్రమంలో సిపిఐ బద్వేల్ పట్టణ కార్యదర్శి పి. బాలు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్యము సంఘం ఏరియా అధ్యక్షులు పొంగూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

## వెంకటరమణని ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : సింహాద్రిపురం గ్రామంలో కొలు వై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు హెూ మాలు ప్రత్యేక పూజలు శనివారం ఆలయ వేద పండితులచే ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజ కైంకర్యాల అనంతరం వెంకటరమనుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల శ్రీ పంచాంగ రామ్ కమార్ శర్మ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీమన్నారాయణ మహా సుదర్శన గణపతి హెూమ పూర్ణాహుతి కలశ యుద్ధాసన మహాకుంభాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు విశేషంగా నిర్వహించారు అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 24న కడప కలెక్టరేట్ ఎదుట కార్మికుల ధర్నా విజయవంతం చేయండి

### ఏఐటియుసి మధ్య భోజనం వంట ఏజెన్సీ కార్మికుల సంఘం. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.మేరీ



చెన్నూరు మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజనం పథకం వంట ఏజెన్సీ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సోమవారం ఉదయం కడప కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా మధ్యాహ్న భోజన పథకం వంట ఏజెన్సీ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.మేరీ పిలుపునిచ్చారు. చెన్నూరులో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని,మెనూ ప్రస్తుతం రేట్లకి అనుగుణంగా ప్రతి పిల్లవాడికి 30 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. సబ్సిడీతో కూడిన వంట గ్యాస్ సిలిండర్ ని ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి కార్మికునికి 5 లక్షలు ప్రమాద బీమా వర్తింపజేయాలని కోరారు.రిటైర్ అయిన తర్వాత అంగనవాడి కార్మికులకు ఇస్తున్నటువంటి రిటర్నింగ్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. తొలగించిన వంట ఏజెన్సీ కార్మికులందరినీ తిరిగి విధుల్లోకి చేర్చుకోవాలని కోరారు. మరి కొన్ని సమస్యలపై పరిష్కారం కోరుతూ కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని వంట ఏజెన్సీ కార్మికులందరూ పాల్గొనాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వంట ఏజెన్సీ కార్మికులు లక్ష్మీపార్వతి,శాంతి,పలువురు వంట ఏజెన్సీలు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

### సిపిఐ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు




గోపవరం, మేజర్‌న్యూస్ : పేదలకు ఇంటి పట్టాలుఇవ్వమంటే-కట్టుకున్న గూడులను కూల్చి వేస్తాం అని బెదిరించడం సరికాదు రెవిన్యూ అధికారుల నుండి నిర్దిష్ట హామీ వచ్చేంతవరకు దీక్షలు కొనసాగిస్తాం. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ గోపవరం మండలం పి.పి కుంట వద్ద ప్రభుత్వ భూమిలో 365 రోజులు గ గుడిసెలు రేకుల షెడ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న వారికి అక్కడేఇంటి పట్టాలుమంజూరు చేయాలని మౌలికసౌకర్యాలు అయిన మంచినీళ్ళు,రోడ్లు, కరెంటు ఏర్పాటుచేయాలని, కబ్జాయిన ప్రభుత్వ భూములు స్వాదీనం చేసుకోకుండా మా గుడిసెల జోలికి వస్తే తిరుగుబాటు చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ హెచ్చరించారు శనివారం పి. పి కుంట వద్ద జాతీయ రహదారి ప్రక్కన రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిన అయన మాట్లాడుతూ..... ఇల్లు లేని గ్రామీణ ప్రాంత నిరుపేదలు 2024 ఫిబ్రవరి 4వ తేదీ న ప్రభుత్వ బంజరు భూమి అయిన 1561 నందు గుడిసెలు వేసుకొనిఉండగా వారి సమస్యలు పరిష్కరించాల్సిన రివెన్యూఅధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పైపెచ్చు ఈ మధ్యకాలంలో మీరు ఇక్కడఇండ్ల నిర్మాణం చేపట్ట వద్దని ప్రతిరోజు అధికారుల వేధింపులు ఎక్కువ అయినాయి, మండలంలో గోపవరం బేతయపల్లి, మడకలవారిపల్లిలో వందల ఎకరాల భూములు అన్యాక్రంతం అయినాయి రెవిన్యూ కార్యాలయం ఎదురుగా ఉన్న భూములనుండి పి. పి కుంట వరకు ఆక్రమించుకున్న ఒక్క ఎకరం అయిన స్వాధీనంచేసుకున్నారా! చేసుకోక ఇంకా ఖాళీ భూములు ఏమున్నాయని వెతికి సిండికేటురాజకీయ నాయకులకు (వైసీపీ -టిడిపి)కట్టబెట్టాలని చూస్తున్నారని అధికారులకు చిత్తశుద్ధి ఉంటే అక్రమార్కులపై కేసులు పెట్టి ప్రభుత్వ భూములోహెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలనిఆయనడిమాండ్ చేశారు. 365రోజులుగా ఉన్న పేదలకు పట్టాలి ఇవ్వకపోగా కూలగొడతామని బెదిరించటం సరైంది కాదని ఈ దీక్షలు ప్రధాన ఉద్దేశం అధికారుల నుండి నిర్దిష్టమైన హామీ ఇచ్చేవరకు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపోరాట కమిటి కన్వీనర్ పి.వి.రమణ, మండల కార్యదర్శి పెంచలయ్య ఏరియా కార్యవర్గ సభ్యులు విజయమ్మ శాఖ కార్యదర్శి వెంకటయ్య సహాయ కార్యదర్శి ఓబులేసు కమిటీ సభ్యులు గురవయ్య, సుబ్బారాయుడు, లక్షుమ్మ కె.పెంచలయ్య లక్ష్మయ్య సుప్రజ రమాదేవి ప్రభాకర్ దీక్షలో కూర్చున్న వారు ..శివ, ఓబులమ్మా బిబి సుధాకర్,

# ఆర్థిక పరిపుష్టితో జిల్లా ముందంజలో సాగడం అభినందనీయం..!

### కేంద్ర ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ




కడప, మేజర్‌న్యూస్ : ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టితో పాటు అన్ని ప్రమాణికాలలో వైఎస్ఆర్ జిల్లా ముందంజలో కొనసాగడం అభినందనీయం అని.. కేంద్ర ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన.. ఆకాంక్షిత జిల్లాలో "ఆర్థిక పరిపుష్టి – కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్" అనే అంశంపై బ్యాంకు అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో.. ప్రత్యేక సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నుండి... ఆర్థిక సేవారంగ డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం.జి. జయశ్రీ ముఖ్య అతిథిగా హాజరు కాగా.. వారితో పాటు కెనరా బ్యాంక్ డిజిఎం ఆర్తి అగర్వాల్, ఎస్.ఎల్.బి.సి. కన్వీనర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ ఎం. జి. జయశ్రీ మాట్లాడుతూ.. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు వైఎస్ఆర్ జిల్లాకు కేంద్ర ప్రభుత్వం "నీతీ ఆయోగ్" ద్వారా అత్యుత్తమ పురస్కారం బహుకరించడం అభినందనీయం అన్నారు. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారం వరించగా.. అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. అందుకోసం సంబందిత అన్ని రకాల ప్రమాణికాలలో అత్యుత్తమ సేవలు, అన్ని రకాల లక్ష్యాలను సాధించడంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన నిర్దిష్ట ప్రణాళికలు, క్షేత్రస్థాయిలో ఆయా శాఖల జిల్లా అధికారుల కృషి అభినందనీయం అన్నారు. ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో ఆర్థిక పరిపుష్టి అనే ప్రమాణిక పాత్ర 10% శాతమే అయినా.. బ్యాంకర్ల సహకారం ఎంతో కీలకమైనదన్నారు. ఇప్పటి వరకు ఆకాంక్షిత జిల్లాల లక్ష్య సాధనలో వైఎస్ఆర్ జిల్లా నోర్దేశించిన అన్ని రంగాల్లో పురోగమనంలో ముందుకు సాగడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నాయని... ఈ విషయంలో డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి.. ఆర్థిక చేయుతనివ్వాలన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో పాటు వికలాంగులు, వృద్ధాప్య, ఎఫ్.పి.ఓ., రాగ్ పికర్స్, చిరు వ్యాపారుల గ్రూపులను ఏర్పాటు చేసి.. వారి జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిని మెరుగు పరచాలన్నారు. సమాజిక భద్రతలో భాగంగా.. వృద్ధాప్య మహిళా సంఘాలను ఏర్పాటు చేసి.. ఆయా సంఘాల పటిష్టతకు కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు లబ్ధి చేకూర్చాలని బ్యాంకు అధికారులను సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, వైద్య ఆరోగ్య శాఖలు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖ ద్వారా.. వారికి నిర్దేశించిన ప్రమాణికాల ఆధారంగా బ్యాంకుల సహకారంతో జిల్లా ఆర్థిక పరిపుష్టి పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ముందుగా జేసీ ఆడితిసింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడం, బ్యాంకింగ్ యాక్సెస్‌ను విస్తరించడం, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంతో పాటు విస్తృతంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజలను ఆర్థికంగా చైతన్యవంతం చేయడం, సామాజికంగా శక్తివంతం చేయడంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని, జిల్లా పరిపాలన యంత్రాంగం, ఆయా శాఖల అధికారులు కూడా నిబద్ధతతో పనిచేస్తున్నారన్నారు. జిల్లా ఆర్థిక రాబడులను పెంచే లక్ష్యాలను నిర్దేశించుకుని, అన్ని రంగాల్లో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి.. మెరుగైన ఉపాధి అవకాశాలను సృష్టించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 10 రూపాయల నాణేలను మార్కెట్లో సులభంగా చెలామణి అయ్యేలా వ్యాపారులకు అవగాహన పెంచాలని.. జిల్లా యంత్రాంగం బ్యాంకర్లను ప్రోత్సహించిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక–ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం జరుగుతోందన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని, ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధనలో భాగంగా కీ పాయింట్ ఇండికేటర్స్ పై ఆయా బ్యాంకుల ప్రతినిధులతో డిప్యూటీ డైరెక్టర్ జెనరల్ సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్దనం... సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని వివరించారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారదమ్మ, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రథమ స్వాతంత్ర్య యోధుడు ఉయ్యాలవాడ వర్దంతి సభలో ఎమ్మెల్యే ఆకేపాటి

కడప, మేజర్‌న్యూస్ : ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ప్రథమ స్వాతంత్ర్య యోధుడని, ఆయన తిరుగుబాటు జాతీయోద్యమానికి ఎంతో ప్రేరణ ఇచ్చిందని రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి అన్నారు. రేనాటి సూర్యచంద్రుల విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఉయ్యాలవాడ 178వ వర్దంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ దోపిడీ, ఆధిపత్యాలను ఎదిరించిన సాహసి అని కొనియాడారు. పరాయి పాలనలో ఎన్నో బాధలు అనుభవించిన రైతులు, బంట్రోతులు, గిరిజనులు ఆయన తిరుగుబాటులో పాలుపంచుకున్నారన్నారు. తిరుగుబాటును కర్కశంగా అణిచివేసిన బ్రిటీషర్లు నరసింహారెడ్డి కోయిలకుంట్లలో బహిరంగంగా ఉరి తీసి ప్రజలను భయభ్రాంతులను చేసేందుకు 30 ఏళ్లు ఆయన తలను అలాగే ఉంచారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం, త్యాగం మరువలేనిదని, రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. అధ్యక్షత వహించిన మున్సిపల్ మాజీ చైర్మన్ ఎస్.హరీంద్రనాథ్ మాట్లాడుతూ నేటి తరానికి స్ఫూర్తినిచ్చేందుకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి చరిత్రలను పాఠ్యాంశాల్లో చేర్చాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రథమ స్వాతంత్ర్య యోధుడైన నరసింహారెడ్డి జిల్లా వాసి కావడం గర్వకారణమన్నారు. నంద్యాలకు చెందిన సీనియర్ జర్నలిస్టు కాశీపురం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ కంటే అరశతాబ్దం ముందే ఈస్ట్ ఇండియా కంపెనీతో పోరాడి ఉరికంభం ఎక్కిన వీరపాండ్య కట్టబొమ్మన్‌ను ప్రథమ స్వాతంత్ర్య యోధుడిగా గుర్తించాలనే వాదన ఉందన్నారు. కానీ ఉయ్యాలవాడ తిరుగుబాటుతో కట్టబొమ్మన్, పులి దేవర్, దీరన్ చిన్నమలై, మరుదునాయగన్‌ల పోరాటాలను పోల్చలేమన్నారు. కట్టబొమ్మన్, చిన్నమలైలు ఈస్ట్ ఇండియా ఆధిపత్యాన్ని అంగీకరించలేక తమ రాజ్యాల ఉనికిని కాపాడుకునేందుకు ప్రతిఘటించి అశువులు బాశారన్నారు. అప్పటికి ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రభుత్వం దక్షిణ భారతదేశంలో ఏర్పడలేదన్నారు. కనుక తమిళనాడు పాలేగార్లది ప్రతిఘటన పోరాటం కిందికి వస్తుందన్నారు. ఉయ్యాలవాడ తిరుగుబాటు కాలానికి పాలేగార్ల వ్యవస్థ లేదని, దేశమంతా కంపెనీ ఆధీనంలో ఉందన్నారు.



ఆ సమయంలో 5000 మంది సైన్యంతో నరసింహారెడ్డి తిరుగుబాటు చేశారన్నారు. అంటే ప్రభుత్వంపై చేసిన మొట్టమొదటి తిరుగుబాటు ఇదే అవుతుంది గనుక నరసింహారెడ్డిని ప్రథమ స్వాతంత్ర్య యోదునిగా గుర్తించాలన్నారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి రాయలసీమ ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం వల్లే చరిత్రకారులు ఆయనను విస్మరించారని తెలిపారు. ఇది చాలా ఏళ్లుగా రాయలసీమపై అమలు జరుగుతున్న వివక్షలో భాగమేనని తెలిపారు. నరసింహారెడ్డి చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చడంతోపాటు ఆయన వర్దంతి, జయంతిలను ప్రభుత్వం నిర్వహించాలన్నారు. అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూపనగుడి గ్రామానికి చెందిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వారసుడు కర్నాటి మహేంద్రనాథ్‌రెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి కన్వీనర్ దేవగుడి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఏపీ నీటి సంఘం నాయకులు ఎల్వీ భాస్కర్‌రెడ్డి, హిమబిందు, రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నాగిరెడ్డి, లెక్కల కొండారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, నంద్యాలకు చెందిన సీనియర్ పాత్రికేయులు జనార్దన్‌రెడ్డి, వివిధ సంఘాల .నాయకులు పాల్గొన్నారు. అతిథులు కర్నాటి మహేంద్రనాథ్‌రెడ్డి, కాశీపురం ప్రభాకర్‌రెడ్డి జనార్దన్‌రెడ్డిలను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు..

# ఘనమైనది కడప ఉర్దూ సాహితీ చరిత్ర

### వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : భారతీయ సంస్కృతి సాహిత్యాల లో ఉర్దూ భాషకు ప్రత్యేక గుర్తింపు ఉందని ప్రత్యేకించి కడప ఉర్దూ సాహితీ చరిత్ర ఘనమైందని యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ అన్నారు. యోగి వేమన యూనివర్సిటీ ఉర్దూ విభాగ అధిపతి ఆచార్య కె.రియాజున్నీసా ఆధ్వర్యంలో " కడపలో ఉర్దూ సాహిత్యం" అనే అంశంపై జాతీయ సదస్సు శనివారం ప్రారంభమైంది. సెమినార్ కు ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ హాజరై మాట్లాడుతూ ఉర్దూ సాహిత్యానికి ప్రాముఖ్యత ఇవ్వాలని ఉర్దూ సాహిత్యంలో కడప సాహిత్యానికి ఘనమైన చరిత్ర ఉందన్నారు. రెండవ భాష ఉర్దూ అమలు చేస్తున్న రాష్ట్రాల్లో యూపీ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఉన్నాయన్నారు. ఉర్దూ భాష సారాంశంలో ప్రేమ, సోదర భావం, శాంతి సామరస్యం, జాతీయ సమైక్యత ఇమిడి ఉందన్నారు. ఉర్దూ సాహిత్యం గాలిబ్, ఇక్బాల్ లాంటి మహోన్నత కవులను ఆదరించిందని తెలిపారు. సూఫీజాన్ని అమీర్ కుస్రో బోధించారని, వేమన, ఇక్బాల్ భావాలు ఒకటేనని ఉదహరించారు. ఉర్దూ సాహిత్యంలో ఆధ్యాత్మిక చింతన ఉందని, సి. నారాయణరెడ్డి గజల్ ప్రక్రియను తెలుగు సాహిత్యానికి పరిచయం చేశారన్నారు. కడప, కర్నూలు జిల్లాల్లో ఉర్దూ సాహిత్యానికి విశేష సేవలు అందిస్తున్న గొప్ప కవులు,రచయితలు విమర్శకులు ఉన్నారని, ఇక్కడ ముషాయిరాలు సెమినార్లు ఆవిష్కరణలు, ఖవ్వాలీలు, నాటకాలు నిర్వహిస్తుంటారని తెలిపారు. గౌరవ అతిథి వై వి యు హుమానిటీస్ విభాగ డీన్ ఆచార్య కంకణాల గంగయ్య మాట్లాడుతూ సాహిత్యం సామాజిక వాస్తవికతకు అద్దం పట్టాలన్నారు. ప్రస్తుత పరిపాలన విధానాలపై విశ్లేషించారు. మాజీ కులసచివులు ఆచార్య నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఉర్దూ కడప జిల్లా సాహిత్యం గురించి వివరించారు. చెన్నై ఉర్దూ ప్రొఫెసర్ డాక్టర్ సయ్యద్ సజ్జాద్ హుస్సేన్ మాట్లాడుతూ జాతీయ సదస్సు ద్వారా ఉర్దూ సాహిత్యానికి ప్రయోజనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కడప ఉర్దూ సాహిత్యానికి 300 సంవత్సరాలు చరిత్ర ఉందని, ప్రయాణం గురించి తెలుసుకోవాలని కోరారు. ఉర్దూ భాషా వికాసానికి అందరూ కృషి చేయాలన్నారు. గౌరవ అతిథి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఉర్దూ విభాగం అధ్యక్షులు ప్రొఫెసర్ ఎ.ఎం.ఫజులుల్లా




మాట్లాడుతూ సెమినార్ అంశం అద్భుతంగా ఉందని కితాబిచ్చారు. మన చుట్టూ ఉన్న గొప్ప కవులు, రచయితల గురించి తెలుసుకోవాలన్నారు. సాహితీ ప్రక్రియల ద్వారా కొత్త విషయాలు తెలుసుకోవచ్చున్నారు. విశ్వవిద్యాలయంలో సాహితీ ప్రక్రియల గురించి సమావేశాలు నిర్వహించాలని తద్వారా ఎన్నో కొత్త విషయాలు వెలుగుచూస్తాయన్నారు. కర్నూల్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ సత్తార్ సాహిర్ మాట్లాడుతూ కర్నూలు కడప గుంటూరులోని యూనివర్సిటీ ఉర్దూ సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఖాసిం అలీ ఖాన్ మాట్లాడుతూ ఉర్దూ భాష భారతీయ భాషగా విశ్వంలో ప్రత్యేకత చాటుకుందన్నారు. ఉర్దూ సాహితీ రంగంలో ముందు ఉందని, రీసర్చ్ లో దోహదపడుతుందన్నారు. ఉర్దూ విభాగ అధిపతి ఆచార్య కె.రియాజున్నీసా శాఖ అభివృద్ధి గురించి వివరించారు. పరిశోధకులు ఆచార్య పజులుల్లా, హుసేని భాషా షహమీరి, డాక్టర్ వసీవుల్లా బక్తియారి, డాక్టర్ సాజియా బేగం, డాక్టర్ ఇక్బాల్ కుస్రో ఖాద్రి, డాక్టర్ ఫైజల్లాహ్, డాక్టర్ కే ఇంతియాజ్, ఖాదర్ ఖాన్ డెల్టాకు, సత్తార్ ఫైజి, అన్వార్ హాజీ, సర్తాజ్ బేగం, మహబూబ్ ఖాన్, షేక్ ఆలియా, ఉర్దూ సాహిత్యం పై పరిశోధనా పత్రాలను సమర్పించారు. వై వి యు ఉర్దూ శాఖ అధ్యాపకులు సర్దార్ ఖాజ మైనార్టీ, సాహిర్, ఖాజాపీర్, హరిహనా పర్వీన్, ఇంతియాజ్ అహ్మద్, డాక్టర్ నజీమున్నీసా , విద్యార్థులు, రచయితలు విమర్శకులు, మత గురువులు, స్థానిక ఉర్దూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైవీయూ ఉర్దూ శాఖ తరపున అతిథులను సత్కరించారు.

## 25న కడప జిల్లా వ్యాప్తంగా జరిగే ప్రజ్ఞా వికాస్ పరీక్షలను జయప్రదం చేయండి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ప్రవేట్ స్కూళ్లలో జరగబోయే ప్రజ్ఞా వికాస్ పరీక్షను విజయవంతం చేయాలని, ఎస్ఎఫ్ఐ. ప్రజ్ఞ వికాస్ కరపత్రం ఎంఈఓ రమణ రెడీ గారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ప్రముఖ విద్యావేత్త కేఎస్ లక్ష్మణరావు ప్రస్తుత ఎమ్మెల్సీ గారి పర్యవేక్షణ లో ఈ ప్రజ్ఞా వికాస్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు,రాహుల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదవ తరగతి విద్యార్థులలో పరీక్ష భయాన్ని పోగొట్టడం కోసం పదవ తరగతి మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే ఈ సంవత్సరం ఫిబ్రవరి 25 వ తారీఖున కూడా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అలాగే కడప జిల్లాలో మోడల్ ఎగ్జామ్స్ కూడా నిర్వహించడం జరుగుతుంది. 10వ క్లాస్ పబ్లిక్ ఎగ్జామ్ వలన విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి ఉన్నత మార్కులు సాధించాలని, అటువంటి విద్యార్థులలో అవగాహన కల్పించడం కోసం పబ్లిక్ పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టడం కోసం ఈ పరీక్షలను ఎస్ఎఫ్ఐ.యుటిఎఫ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.10వ తరగతి సిలబస్ ఆధారితంగానే ప్రశ్నాపత్రం ఉంటుందని, కాబట్టి విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు ఈ ప్రశ్న పత్రాలను అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు చే రూపొందించబడింది, విద్యార్థులకు కచ్చితంగా ఉపయోగపడే విధంగా ఈ పరీక్షలు ఉండబోతోంది అన్నీ తెలిపారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.ఈ ప్రజ్ఞా వికాస్ మోడల్ పరీక్షలలో పాల్గొనేవారు మీ యొక్క స్కూల్ వివరాలు మీ సంబంధిత వివరాలు %వాఖీ×% జిల్లా అధ్యక్షుడు ఎద్దు, రాహుల్ :- 8297762173 జరిమియా :-78421 27209 సమాచారం కోసం మరియు పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ కడప జిల్లా కమిటీ సభ్యుడు ఎం.పాల్, పట్టణ సహాయ కార్యదర్శి హరి బాబూ పాల్గొన్నారు.

## విజయోత్సవ సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో, భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగించి, ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, శ్రీమతి రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సంద ర్భంగా పోరుమామిళ్లలో బిజెపి నాయ కులు, ఆర్యవైశ్యులు కలిసి, విజయోత్సవ సంబరాలు జరుపుకొని అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర నాయకులు నారోజు రమణాచారి మాట్లాడుతూ ఢిల్లీ తరహా లోనే, తెలుగు రాష్ట్రాల్లో కూడా కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నారి శెట్టి నాగేంద్ర అసెంబ్లీ కో కన్వీనర్ పళ్ళెం సెట్టి పందరి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు మనోహర్ రెడ్డి, బిజెపి మండల నాయకులు, డి శ్రీనివాసులు రెడ్డి, పి బ్రహ్మయ్య, కందుకూరు చెన్నయ్య, వంకదారి జయరాం, డి.మోహన్‌రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు, మల్లెముల సత్యనారాయణ, తులసి రవికుమార్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌమార దశలో బాల బాలికల మార్పులు పై ప్రత్యేక అవగాహన అత్యవసరం : వైద్యాదికారి డాక్టర్ శైలజ

కలసపాడు మేజర్ న్యూస్: మండలంలో బాల బాలికల సామాజిక శారీరక పెరుగుదల సమస్యలపై అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌమార బాల బాలికల పెరుగుదల సమస్యలపై చికిత్సలు నిర్వహించి కౌన్సిలింగ్ మరియు రెఫరల్ సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రతి శుక్రవారం శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు కౌమార బాల బాలికల కు ప్రత్యేక క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందని కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శైలజ , డాక్టర్ సాయి తేజ పేర్కొన్నారు. కౌమార కౌమార బాల బాలికల శారీరక పెరుగుదల సమస్యలపై చికిత్స కౌన్సిలింగ్ మరియు రెఫరల్ సేవలు కలసపాడు పీహెచ్సీ లో నిర్వహించి కౌమారదశ యొక్క విధి విధానాలను విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని ఈ సందర్భంగా బాల బాలికల పెరుగుదల సమస్యలపై కౌన్సిలింగ్ ఇవ్వడంతోపాటు కవరం కౌమార బాల బాలికలకు ప్రత్యేక క్లినిక్ మండల స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బాలబాలికలు ఆశ వర్కర్ రాజమ్మ పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో నష్టపోయిన రైతుల సమావేశాన్ని జయప్రదం చేయండి

### కరపత్రాలు ఆవిష్కరించిన రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : కడప జిల్లా బి.మఠం మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూముల పోతున్న రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని ఈనెల 24వ తేదీన మల్లేపల్లి లో రైతుల సమావేశం నిర్వహిస్తున్నట్లు జయప్రదం కోసం శనివారం కరపత్రాలు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి శివకుమార్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా భూముల్లో రోడ్లు వేయడం చాలా దుర్మార్గకరమైందని ఆయన తెలిపారు. తహసిల్దార్ కార్యాలయంలో రైతుల భూములకు సంబంధించి సాంకేతిక లోపం తో సమస్యలు ఉండడంతో వాటిని పరిష్కరించి రైతుల భూములు పోతున్న రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఈ ప్రాంత ప్రజాప్రతినిధులు నేషనల్ హైవే లో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారందరికీ నష్టపరిహారం ఇప్పించే బాధ్యత మాది అని చెప్పిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఏమయ్యారని వారు తెలిపారు. రోడ్డు విస్తరణలో భూములు పోతున్న వారికి అందరికీ జిల్లా రెవిన్యూ అధికారులు మండల రెవెన్యూ అధికారులు నేషనల్ రోడ్డు హైవే అధికారులు చర్చించి అందరికీ



నష్టపరిహారం ఇవ్వాలని, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి లేని పక్షంలో రైతులను కలుపుకొని దశల వారి ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడతామని ఆయన హెచ్చరించారు. 24వ తేదీన మల్లెపల్లిలో జరగబోయే సమావేశాన్ని రైతులు, గ్రామస్తులు, మేధావులు జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, మండల కమిటీ సభ్యులు గోవింద్, అజయ్, ప్రసాద్, కార్యకర్తలు ఆంజనేయులు, చిన్నప్ప, వీరనారాయణ, బిగ్ బాస్, సోమిరెడ్డిపల్లి అరవింద్ లు పాల్గొన్నారు.

## అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ చేనేత క్లస్టర్లు: సిఐటియు

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ పరిధిలోని చేనేత క్లస్టర్ యాజమాన్యం, జౌళి శాఖ అధికారులు సంయుక్తంగా ప్రజాధనాన్ని మింగేస్తున్నారని జమ్మలమడుగు సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్, అధ్యక్షులు జి.ఏసుదాసు ఆరోపించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా యువతకు చేనేత రంగం మీద శిక్షణ ఇచ్చి వారికి జీవన ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2016 చేనేత క్లస్టర్లను ఏర్పాటు చేసింది. క్లస్టర్లు చేనేత సొసైటీస్ కి అనుబంధంగా పనిచేస్తాయి. జమ్మలమడుగు పరిధిలో చేనేత క్లస్టర్ అధికారులతో కుమ్మక్కై ఈ పథకాన్ని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. 2018 – 19 గాను ఒక క్లస్టర్లో 70 మంది శిక్షణ ఇచ్చినట్లు చూపించి వారికి 90 శాతం సబ్సిడీతో కూడిన పనిముట్లను అందించినట్లు అధికారులు చూపించడం జరిగింది. కానీ అందులో అనుకూలంగా ఉన్న వారికి కొందరికి మాత్రమే పనిముట్లను పంచి మిగతా వారికి కనీసం ఆ పథకంలో వారు ఉన్నట్లు కూడా తెలియదని ఆరోపించారు. ఇటీవల ఈ క్లస్టర్ కు సంబంధించి 50 మందితో కూడిన రెండవ విడత లబ్ధిదారులు జాబితా వెలువడగా అందులో మొదటి విడతలో లబ్ధి పొందిన వ్యక్తుల పేర్లు ఎలా ఉంటాయని ప్రశ్నించారు. 60 సం,,




పైబడిన వృద్ధులకు సైతం క్లస్టర్ నందు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ అధికారులు ఎలా ఇస్తారని మండిపడ్డారు. రెండవ జాబితాలో 50 మంది లబ్ధిదారులు ఉంటే కుటుంబానికి ఇద్దరు చొప్పున అలా దాదాపు 20 కుటుంబాలు ఉండటం వీరి దోపిడీకి నిదర్శనమని అన్నారు. క్లస్టర్ యాజమాన్యాలు కడప జిల్లా జౌళి శాఖ అధికారుల సౌజన్యంతోనే అక్రమాలకు పాల్పడుతున్నారని ఇప్పటికైనా ఉన్నత అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## యు.సి.ఐ.ఎల్ ఆద్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ


వేముల, మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక తుమ్మల పల్లి వద్ద ఉన్నటువంటి యు.సి.ఐ.ఎల్ ప్రాజెక్ట్ ఆద్వర్యం లో గత వారం నుంచి స్వచ్చత పక్షోత్సవాలను ప్రాజెక్టు మిల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ ఆద్వర్యం లో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా శనివారం స్వచ్ఛత పక్షోత్సవాలలో ఏడవ రోజు భాగంగా వేముల మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో స్వచ్ఛత ర్యాలీని చేపట్టారు.పరిసర గ్రామ ప్రజలకు పరిశుభ్రత పైన అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఇందులో తమిళనాడుకు చెందిన అన్నా యూనివర్సిటీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, యు.సి.ఐ.ఎల్ తుమ్మలపల్లి అధికారులు, ఉద్యోగులు మరియు ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నటువంటి పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు శుభ్రత పైన డ్రాయింగ్ మరియు ఎస్.ఏ రైటింగ్ పోటీలను నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో యు.సి.ఐ.ఎల్



అధికారులు మిల్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్, డి.జి.ఎం మతివనన్, డి.జి.ఎం శ్రీకాంత్, సి.ఎస్.ఆర్ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, మైన్స్ డీ.జీ.ఎం కిషోర్ భగత్, మైన్స్ మేనేజర్ శ్రీను, అడిషనల్ సూపర్ ఇంటెండెంట్ మోహన్ రెడ్డి, భద్ర దాస్, రవిశంకర్ సి యస్ ఆర్ కో– ఆర్డినేటర్ గంగిరెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రంలోని యూరియాను ప్రతి రైతు వినియోగించుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్



కలసపాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కలసపాడు లోవుండే రైతుసేవా కేంద్రం లొ యూరియా పుష్కళంగా ఉందని మండలం లోని రైతులు అందరూ ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన విధానం లో ఎరువులు విత్తనాలు పొంది వ్యవసాయ శాఖ అధికారులు తెలియజేసిన పద్ధతుల ద్వారా పంటలు సాగు చేసుకుంటూ వినియోగించుకొని అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ ముందుకు సాగాలని వ్యవసాయ శాఖ అధికారి జాకిర్ షరీఫ్ పిలుపు ఇచ్చారు ఈ సందర్భంగా శనివారం కలస పాడు రైతు సేవా కేంద్రం నందు ఆయన మాట్లాడుతూ అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ప్రతి రైతు చేయించుకోవాలని వ్యవసాయ అధికారి జాకీర్ షరీఫ్ తెలిపారు అలాగే రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి రిజిస్టర్లు ను వెరిఫై చేసారు, రైతు సేవా కేంద్రాన్ని పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు, ఎరువులు కూడా రైతు, భూమి పాసుబుక్, ఆధార్, సెల్ నెంబర్ తీసుకొని అమ్మకాలు చేసి డిబిటీ చేసి రిజిస్టర్ ఎంటర్ చేసి ఇవ్వాలని సూచించారు,

# ఘనంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం

– ఆకట్టుకున్న విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన కళాశాల వార్షికోత్సవం వీడ్కోలు సమావేశాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆజ్ బల్ ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు ఎం.ఏ.బాషా,రిటైర్డ్ టీచర్ రెడ్డెప్ప,సామాజిక కార్యకర్త యశోద మరియు రిటైర్డ్ అధ్యాపకులు సురేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జీవితంలో ఇంటర్మీడియట్ దశ చాలా ప్రాముఖ్యమైనదని ఈ దశలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదువు కొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కొన్ని అనుభవాలను విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యవక్త ఎం.ఏ.బాషా ప్రసంగిస్తూ విద్యార్థులకు కృత్రిమ మేధస్సు ఎంతో అవసరమని అయితే దానితో చాలా జాగ్రత్తగా వివరించాలని రాబోయే కాలంలో కృత్రిమ మేధస్సుదే కీలక భూమిక వ్యవహరించగలరని తెలియజేశారు.పదవీ విరమణ పొందిన టీచర్ రెడ్డెప్ప ప్రసంగిస్తూ అధ్యాపకులు నిత్య విద్యార్థులే కావున మీలో ఎంతోమంది రాబోవు కాలంలోఉపాధ్యాయులుగా అధ్యాపకులుగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.సామాజిక కార్యకర్త అయిన యశోద మాట్లాడుతూ నేడు విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతోపాటు సాంప్రదాయక అలవాట్లు కూడా చాలా అవసరమని వాటి గురించి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.విశ్రాంత అధ్యాపకుడు అయినటువంటి సురేందర్ రెడ్డి ప్రసంగిస్తూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని విద్యార్థి దశలోనే సామాజిక స్పృహ కలిగి ఉండాలని సమాజం పట్ల పెద్దల పట్ల అధ్యాపకులు పట్ల గౌరవభావంతో మెలగాలని,అదేవిధంగా సమాజానికి విద్యార్థులు ఒక దిక్సూచి కావాలని కోరారు.తదనంతరం కళాశాల విద్యార్థులకు ప్రిన్సిపల్ ముఖ్య అతిథుల చేత ప్రశంసా పత్రాలను మరియు బహుమతులను అందజేశారు.తర్వాత విద్యార్థులువీడ్కోలుసందేశాన్ని చదివి వినిపించారు. ఇందులో భాగంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శివపార్వతి దేవి,శ్రీదేవి,మాలతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చేగు రెడ్డప్ప రెడ్డి,సాయిశంకర్ రెడ్డి,రమణ మొదలగు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి




**రామాపురం మేజర్‌న్యూస్ :** 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి దర్గా స్వామి నెలకొల్పిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ బయ్యా రెడ్డి. ఎంఈఓ 2 జయచంద్ర లు పేర్కొన్నారు. మండలంలోని నీలకంం రావుపేట దర్గా స్వామిజీ ఆశ్రమం ఆవరణంలో దర్గా స్వామి నెలకొల్పిన శ్రీ సద్గురు దర్గా సాయి విద్యా మందిర్ పాఠశాల 22వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల్లోని పేద ప్రజల చదువుకోవడం కోసం దర్గా స్వామి ఈ పాఠశాలను నెలకొల్పడం జరిగిందని ఇక్కడ చదివేది పేద విద్యార్థులే అన్నారు. 10వ తరగతి లో విద్యార్థులు మంచిగా చదివి 100% ఫలితాలు సాధించి కార్పొరేట్ పాఠశాలల దీటుగా పేద విద్యార్థుల కోసం దర్గా స్వామి నెలకొల్పిన పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. ఈ సమావేశం లో పాఠశాల కలస్పాండెంట్ సత్యమయ్య.ఉపాధ్యాయులు.విద్యార్థుల.తల్లిదండ్రులువిద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యం – విప్లవం పుస్తకం ఓ అద్భుతం

– మిట్స్ కరెస్పాడెంట్ విజయభాస్కర్ చౌదరి కితాబు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** లెనిన్ రచించిన 'రాజ్యం..విప్లవం' పుస్తకం ప్రపంచానికి కొత్త దశ–దిశను నిర్దేశించిందని ఈ పుస్తకం అందరూ చదవాలని మిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ కరెస్పాండంట్ నాదెళ్ల విజయభాస్కర్ చౌదరి పిలుపునిచ్చారు.సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు,నాయకులు హరిశర్మ,నరసింహలతో కలసి లెనిన్ ప్రసిద్ధ రచన 'రాజ్యం–విప్లవం' పుస్తకాన్ని శనివారం అందచేశారు.ఈ సందర్భంగా విజభాస్కర్ చౌదరి మాట్లాడుతూ విద్యా విధానంలో గత 30 ఏళ్లుగా వచ్చిన మార్పుల్లో వ్యక్తివాదం ముందుకు వచ్చి సామాజికాభివృద్ధి వెనక్కు పోయిందన్నారు. సంస్కరణల అమల్లో భాగంగా విద్యా వ్యవస్థను దెబ్బతీశారని,ఇది సామాజికాభివృద్ధిని దెబ్బ తీసిందని, దాని ప్రభావం వల్ల సంక్షోభం ఏర్ప డిందని వివరించారు.యువతలో స్ఫూర్తిని నింపడం ద్వారా కమ్యూనిజాన్ని,మార్క్సిజాన్ని మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ సంస్కరణల అమలు చేపట్టిన 30 ఏళ్ల తరువాత ప్రపంచీకరణ సంక్షోభంలో పడిందన్నారు.ఈ నేపథ్యంలో రాజ్యం–విప్లవంపుస్తకప్రాధాన్యతపెరిగిందని తెలిపారు.కమ్యూనిస్టు ప్రణాళికకు కొన సాగింపుగా ఈ పుస్తకంవచ్చిందన్నారు.కమ్యూనిస్టుప్రణాళిక అమలు, కార్యాచరణపై ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహనఉండాలని తెలిపారు. 1871లో జరిగిన పారిస్ కమ్యూన్‌నుపెట్టుబడిదారులుకూల్చివేశారని, బూర్జువావర్గాన్నిఎదుర్కోవాలంటేఅన్నిరకాల శక్తియుక్తులతోపాటుపార్టీచైతన్యం అత్యంత కీలకమని తెలిపారు.

# శ్రీ పుల్లయ్య స్వామి 29వ ఆరాధన మహోత్సవాలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపం చాయతీ భాకరాపేట గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ జగద్గురు వెంకట రాజయ్య పుల్లయ్య స్వామి 29వ ఆరాధన మహోత్సవ సంద ర్భంగా సోమవారం రోజు గ్రామంలో స్వామివారి ఊరేగింపు ఉంటుంది కావున స్వామివారిని దర్శించుకుని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించిస్వామివారి కృపకు పాత్రులవుదురని అనంతరం మధ్యాహ్నం భాకరాపేట శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరుగునుఅనిఈదైవకార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా గ్రామస్తులు తెలిపారు

# రెవెన్యూ సిబ్బంది తీరుతో విసిగిపోయిన రైతు

– పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** రెవెన్యూ సిబ్బంది వైఖరితో విసిగిపోయిన ఓరైతు సచివాలయంలోనే ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన అన్నమయ్య జిల్లా బి.కొత్తకోట మండలం వడిగలవారిపల్లి సచివాలయంలో చోటు చేసుకుంది.బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.గుమ్మసముద్రం పంచాయతీ, వడిగల వాండ్లపల్లి సచివాలయం పరిధిలోని గండువారి పల్లికి చెందిన రైతు కే.సుదర్శన్ తల్లి కే.లక్ష్మమ్మ పేరిట సర్వే నంబర్ –797లో రెండెకరాల పొలం ఉంది.ఆమె చనిపోవడంతో ఆ పొలాన్ని తనపేరిట మార్చాలని పలుమార్లు రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నాడు.ఇటీవల రెవెన్యూ సదస్సు లోనూ అర్జీ ఇచ్చాడు.దీంతోపాటు సర్వే నంబర్ 339లో పన్నెండున్నర కుంటల భూమి మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసినా వీఆర్ఓ,సచివాలయ సర్వేయర్ నిర్లక్ష్యంతో వ్యవహరించడంతో ఆవే దనకు గురయ్యాడు.సుదర్శన్ కుమార్తె తిరుపతిలో బీఫార్మసీ నాలుగో ఏడాది చదువుతోందని,రూ.50 వేలు ఫీజు కట్టాలని తనకు వన్–బి మంజూరు చేస్తే బ్యాంకులో రుణం తీసుకుం టానని రెవెన్యూ అధికారులను వేడుకున్నా కనికరిం చలేదు.ఇదే విషయమై శుక్రవారం సచివాలయానికి వచ్చిన రైతు మండల సర్వేయర్ ముబారక్ దృష్టికి తీసుకురాగా వీఆర్ఓకు దరఖాస్తు ఇవ్వమని సూచించి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిపోయారు.తర్వాత సచివాలయ సర్వేయర్ హరి,వీఆర్ఓ కోటిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించలేదు.దీంతో అప్పటికప్పుడే బైక్ ట్యాంకులోని పెట్రోలు తీసుకుని ఒంటిపై పోసుకు న్నాడు.అగ్గిపెట్టె తీసుకుని నిప్పటించుకునే ప్రయత్నం చేయడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు.సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గదిలోకి వెళ్లి తలుపు వేసుకోవడంతో గ్రామస్తులు ఆందోళనకు గురై కిటికీ వద్దకు వెళ్లి వారిం చారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ మొహమ్మద్ అజారుద్దీన్,ఏఎస్ఐ బొజ్జ నాయక్, హెడ్ కానిస్టేబుల్ రెడ్డెప్పనాయక్ సచివాలయం చేరుకున్నారు.సమస్యను పరిష్కరిస్తానని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో సుదర్శన్ ఆందోళన విరమించాడు.